




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 232 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 28 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 232 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 28 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# మే 2న అమరావతికి ప్రధాని మోదీ...

## మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమీక్ష

- అమరావతికి ప్రధాని మోదీ:... మే 2న పనుల పునఃప్రారంభం
- మోదీ పర్యటన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశాలు



పెన్ పవర్ డెస్క్:మే 2వ తేదీన అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో... ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. అమరావతి అందరి రాజధాని అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, అమరావతిలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.ప్రధాని పర్యటన ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. మోదీ మే 2న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం చేరుకుని, హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. సాయంత్రం 4 గంటల నుంచి జరిగే సభలో పాల్గొంటారు. ఇందుకోసం వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాల్లో సభాస్థలి, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సహా భారీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 28 నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలు నియమించారు. మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతి పునఃప్రారంభానికి ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

## సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ టీటీడీ కీలక నిర్ణయం

- మే 1 నుంచి వీఐపీ బ్రేక్ దర్శన సమయం ఉదయం 6 గంటలకు మార్పు
- వేసవి రద్దీ దృష్ట్యా కీలక నిర్ణయం
- మే 1 - జూలై 15 మధ్య ప్రోటోకాల్ VIPలకే (స్వయంగా వస్తే) బ్రేక్ దర్శనం
- ఇటీవల టీటీడీ బోర్డు సమావేశంలో చైర్మన్ బీఆర్ నాయుడు నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న భక్తుల రద్దీని, ముఖ్యంగా వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని, వీఐపీ బ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు చేసింది. ఈ కొత్త విధానం మే 1వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలులోకి రానుంది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం, మే 1వ తేదీ నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 6 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం అమలులో

వివరాలు 2లో..

## తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు... హై అలర్ట్



- ఉదయం ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు
- విమానాశ్రయంలో భద్రతా సంస్థల ముమ్మర తనిఖీలు
- టెర్మినళ్లలో బాంబు నిర్వీర్య దళాల సోదాలు

పెన్ పవర్ డెస్క్: కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం కలకలం రేగిం ది. విమానాశ్రయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు రావడంతో అధికా రులు ఒక్కసారిగా అప్రమత్తమ య్యారు. తక్షణమే భద్రతా చర్యలు చేపట్టి, విమానాశ్రయ ప్రాం గణంలో విస్తృత తనిఖీలు నిర్వహి స్తున్నారు. విమానాశ్రయ అధికారుల

వివరాలు 2లో..

## చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

- ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య
- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల స్పందన
- లారీతో ఢీకొట్టి, వేటకొడవళ్లతో నరికి చంపడం దారుణమని ఆవేదన
- రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలకు ఇది నిదర్శనమని వ్యాఖ్య
- ఘటనపై అత్యున్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్

వివరాలు 2లో..



## కర్రెగుట్ట ఆపరేషన్: మావోల భారీ సొరంగం బట్టబయలు

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో భారీ మావోయిస్టు సొరంగం గుర్తింపు
- సుమారు 1000 మంది తలదాచుకునే సామర్థ్యం, నీటి వసతి ఉన్నట్లు నిర్ధారణ
- ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆరో రోజూ కొనసాగుతున్న కూంబింగ్
- బలగాల రాకకు ముందే మావోయిస్టులు స్థావరం మార్చినట్లు అనుమానం
- ప్రతికూల వాతావరణంలోనూ కొనసాగుతున్న భద్రతా బలగాల ఆపరేషన్

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టులకు చెంది న ఒక భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. గత ఆరు రోజులుగా విస్తృతంగా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ రహస్య స్థావరం వెలుగు చూసింది.దాదాపు వెయ్యి



## పాక్ తో యుద్ధం వద్దన్న సిద్ధరామయ్య... యెడియూరప్ప ఫైర్

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు
- సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేంటన్న యెడియూరప్ప
- సిద్ధరామయ్య దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:పాకిస్తాన్‌తో యుద్ధం వద్దంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో..

## సత్యసాయి జిల్లా గుడిబండలో చిరుతల కలకలం

- గుడిబండ గ్రామంలో చిరుతల సంచారం
- గ్రామానికి సమీపంలోని కొండపై గుంపుగా తిరుగుతున్న చిరుతలు
- రాత్రి వేళల్లో పశువులపై దాడులు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆందోళన
- భయంతో పొలాలకు వెళ్లలేని పరిస్థితిలో రైతులు
- అధికారుల స్పందన కరువు అని గ్రామస్తుల ఆరోపణ



పెన్ పవర్ డెస్క్: శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ మండల కేంద్రం సమీపంలో చిరుతపులుల సంచారం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. గ్రామానికి అ త్యంత సమీపంలో ఉన్న

వివరాలు 2లో..

## పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీలో ట్విస్ట్



### స్వల్ప అస్వస్థతకు గురైన పీఎస్ఆర్

### వైద్య పరీక్షల్లో పీఎస్ఆర్ కు హైబీపీ

### తిరిగి జైలుకు పంపిన సీఐడీ అధికారులు

పెన్ పవర్ డెస్క్:బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీపై వేధింపుల కేసులో ఏపీ ఇంటెలిజెన్స్ శాఖ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టైన విషయం తెలిసిందే. సీఐడీ అధికారులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా.. కోర్టు పీఎస్ఆర్ ను రిమాండ్ కు పంపించింది. దీంతో అధికారులు


వివరాలు 2లో..

## సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.2.46 కోట్లు పోగొట్టుకున్న నెల్లూరు మహిళ

- తక్కువ పెట్టుబడి-అధిక లాభం' ఆశ చూపి నెల్లూరు మహిళకు వల
- అంతర్రాష్ట్ర ముఠాలోని ఏడుగురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్
- రాజస్థాన్, హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు
- పోలీసుల అదుపులో నిందితులు, కొనసాగుతున్న విచారణ

పెన్ పవర్ డెస్క్:తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు' అంటూ ఆశ చూపి, ఓ మహిళ నుంచి ఏకంగా రూ. 2.46 కోట్లు కాజేసిన అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను నెల్లూరు జిల్లా

వివరాలు 2లో..



## ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

- పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్ర స్పందన
- దాడికి పాల్పడిన వారికి, కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- బాధితుల కుటుంబాలకు తప్పక న్యాయం చేస్తామని హామీ
- కశ్మీర్‌లో శాంతి, అభివృద్ధిని చూసి శత్రువులు కుట్ర పన్నారు
- ఉగ్రవాదంపై పోరులో దేశ ఐక్యతే కీలకమని మోదీ ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# కమలానికి కొత్త నేత?

ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.

**ఎవరి ప్రభావం...**

గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.

**పురంద్రీశ్వరిని మార్చాలని...**

అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది.

**సామాజికవర్గం కోణంలో...**

కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామా
జికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

# కర్రెగుట్ట ఆపరేషన్: మావోల భారీ సొరంగం బట్టబయలు

- మొదటి పేజీ తరువాయి

మంది మావోయిస్టులు ఒకేసారి తలదాచుకునేందుకు వీలుగా ఈ సొరంగం నిర్మించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు భావిస్తున్న ఈ సొరంగం లోపల విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు, మైదానం వంటి ప్రదేశాలతో పాటు కీలకమైన నీటి సదుపాయం కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ ఆధారాలను బట్టి మావోయిస్టులు కొద్ది కాలంగా ఇక్కడే మకాం వేసి కార్యకలాపాలు సాగించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మూడు రాష్ట్రాల (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర) సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట ప్రాంతం వ్యూహాత్మకంగా మావోయిస్టులకు కీలకమైనది. అయితే, భద్రతా బలగాల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు ఈ సొరంగాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సుమారు 20,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా సహా పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలోనే ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు గాలింపును ముమ్మరం చేశాయి. ప్రతికూల వాతావరణం, ఎండ తీవ్రత, భారీ వర్షం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కర్రెగుట్ట ప్రాంతం భద్రతా బలగాల ఆధీనంలోకి వస్తుండగా, ఆపరేషన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది.

# సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ టీటీడీ కీలక నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

ఉన్న సమయాన్ని ముందుకు జరపడం ద్వారా, తర్వాతి స్లాట్లలో సామాన్య భక్తులకు దర్శనానికి ఎక్కువ సమయం కేటాయించవచ్చని టీటీడీ భావిస్తోంది. అంతేకాకుండా, వేసవి సెలవుల కాలంలో (మే 1 నుంచి జూలై 15వ తేదీ వరకు) వీఐపీ బ్రేక్ దర్శనాల విషయంలో మరిన్ని మార్పులు చేశారు. ఈ నిర్దిష్ట కాలంలో, కేవలం ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే వీఐపీలు స్వయంగా తిరుమలకు వచ్చి దర్శనం చేసుకోవాలనుకుంటే మాత్రమే వారికి బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. సిఫార్సు లేఖల ద్వారా వచ్చే వారికి ఈ కాలంలో బ్రేక్ దర్శన సౌకర్యం అందుబాటులో ఉండదని టీటీడీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వేసవిలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారికి ఎక్కువ దర్శన సమయం లభించేలా చూడటమే ఈ నిర్ణయాల ముఖ్య ఉద్దేశ్యమని టీటీడీ వర్గాలు తెలిపాయి. ఈ మార్పులను ముందుగా పరిశీలనాత్మకంగా అమలు చేసి, భక్తుల స్పందన, క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన తర్వాత తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. సామాన్య భక్తుల సౌకర్యార్థం టీటీడీ తీసుకుంటున్న ఈ చర్యలను పలువురు స్వాగతిస్తున్నారు.

## తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు... హై అలర్ట్

- మొదటి పేజీ తరువాయి

కథనం ప్రకారం, ఆదివారం ఉదయం కార్యాల యానికి ఒక ఈ-మెయిల్ అందింది. అందులో విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు సందేశం ఉంది. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఉన్నతాధికారులు, భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తక్షణమే అదనపు భద్రతా బలగాలను మోహరించారు. సమాచారం అందుకున్న వెంటనే బాంబు నిర్వీర్య దళాలు (బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్) రంగంలోకి దిగాయి. విమానాశ్రయంలోని అన్ని టెర్మినళ్లను, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే, భద్రతా తనిఖీలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపారు అనే విషయాలపై సైబర్ క్రైమ్ విభాగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. భద్రతా సంస్థలు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాయి. ప్రస్తుతానికి విమానాశ్రయం మొత్తం భద్రతా బలగాల పర్యవేక్షణలో ఉంది. తనిఖీలు పూర్తయ్యే వరకు అప్రమత్తత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పాక్ తో యుద్ధం వద్దన్న సిద్ధరామయ్య... యెడియూరప్ప ఫైర్

- మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్ప, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలు 'పిల్ల చేష్టల' మాదిరిగా ఉన్నాయని యెడియూరప్ప విమర్శించారు. దేశమంతా ఐక్యంగా ఉండాల్సిన సమయంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన పదవికే అవమానకరమని, వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని యెడియూరప్ప డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర కూడా ఘాటుగా స్పందించారు. మైనారిటీల కోసమే సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా కాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో, సిద్ధరామయ్య వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమని, క్షమించరానివని అన్నారు. భారతదేశం ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోదని, కానీ దేశాన్ని రక్షించుకోవాల్సి వస్తే వెనకాడదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలకు గాను దేశానికి క్షమాపణ చెప్పాలని విజయేంద్ర పునరుద్ఘాటించారు.

# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

పెన్ పవర్ డెస్క్: కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకు గురికావడం పట్ల ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దారుణ ఘటనపై ఆమె తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. లక్ష్మీనారాయణను అత్యంత కిరాతకంగా లారీతో ఢీ కొట్టించి, ఆపై వేట కొడవళ్లతో నరికి చంపడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణంగా పడిపోయాయో అర్థమవుతోందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దారుణమైన రీతిలో ఒక రాజకీయ నాయకుడిని హత్య చేయడం సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆమె అన్నారు.
ఈ హత్యోదంతంపై పోలీసు శాఖ తక్షణమే స్పందించి, అత్యున్నత స్థాయి విచారణ చేపట్టాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన అసలు నిందితులను త్వరితగతిన గుర్తించి, వారికి చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆమె పోలీసు యంత్రాంగాన్ని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు షర్మిల పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లక్ష్మీనారాయణ కుటుంబానికి అండగా నిలుస్తుందని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ మేరకు షర్మిల సోషల్ మీడియాలో పోస్టు చేశారు. తన పోస్టుకు ఏపీ పోలీస్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను ట్యాగ్ చేశారు.

# పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీలో ట్విస్ట్

- మొదటి పేజీ తరువాయి

ఆయనను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. పీఎస్ఆర్ ను కస్టడీకి ఇవ్వాలంటూ కోర్టును కోరగా.. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పీఎస్ఆర్ ను కస్టడీలోకి తీసుకోవడానికి సీఐడీ అధికారులు విజయవాడ జైలుకు వెళ్లారు. ఈ క్రమంలో పీఎస్ఆర్ ఆంజనేయులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో పీఎస్ఆర్ ను అధికారులు ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో పీఎస్ఆర్ హైబీపీతో బాధపడుతున్నారని వైద్యులు తేల్చారు. ఈ పరిస్థితుల్లో కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపితే పీఎస్ఆర్ ఇబ్బంది పడే అవకాశం ఉందని సీఐడీ అధికారులు భావించారు. విచారణ జరిపే పరిస్థితి లేదని పీఎస్ఆర్ ఆంజనేయులును తిరిగి జైలుకు తరలించారు.

## సత్యసాయి జిల్లా గుడిబండలో చిరుతల కలకలం

- మొదటి పేజీ తరువాయి

కొండపై చిరుతలు గుం పులుగా సంచరి స్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పరిణామంతో గుడిబండ వాసులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతు న్నారు. గ్రామానికి దగ్గరలోని కొండ ప్రాంతంలోని పొదల్లో చాలా కాలంగా 3 చిరుతలు ఆవాసం ఏర్పరుచుకున్నాయని స్థానికులు తెలిపారు. పగటిపూట కొండపైనే ఉంటున్న చిరుతలు, రాత్రి సమయాల్లో ఆహారం కోసం గ్రామ పరిసరాల్లోకి వస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలకు సమీపంలోకి వచ్చి పశువులపై దాడులకు పాల్పడుతుండటంతో పశుపోషకులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో కొన్ని పశువులను చిరుతలు చంపినట్లు కూడా సమాచారం.
చిరుతల భయంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. తమ ప్రాణాలకు, పశువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ సమస్యపై అటవీశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని గుడిబండ వాసులు ఆరోపిస్తున్నారు.
చిరుతల సంచారంపై ఫిర్యాదు చేసినా అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, చిరుతల బెడద నుంచి తమను కాపాడాలని, గ్రామంలో భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.2.46 కోట్లు పోగొట్టుకున్న నెల్లూరు మహిళ

- మొదటి పేజీ తరువాయి

పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ లింక్‌ను నమ్మి మోసపోయిన బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. నెల్లూరు నగరంలోని పొగతోట ప్రాంతానికి చెందిన లలిత అనే మహిళకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన ఒక లింక్ కనిపించింది. దానిపై క్లిక్ చేయగా, నిషాబసు అనే మహిళ ఆమెను సంప్రదించింది. ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వస్తాయని, తాము సూచనలు, సలహాలు అందిస్తామని నమ్మబలికింది. ఇందుకోసం ఓ ప్రత్యేక యాప్‌ను లలిత ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయించింది. ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే లాభాలు రెట్టింపు అవుతాయని ఆశ చూపడంతో, లలిత పలు దఫాలుగా అప్పులు చేసి మరీ డబ్బు జమచేశారు. ఈ ఏడాది జనవరి 23 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ మధ్య కాలంలో మొత్తం రూ. 2,46,30,396 ఆ యాప్ ద్వారా డిపాజిట్ చేశారు. కొంతకాలం తర్వాత, లలిత ఖాతాలో రూ. 4,02,24,759 జమ అయినట్లు సైబర్ నేరగాళ్లు యాప్‌లో చూపించారు. అయితే, ఆ డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు లలిత ప్రయత్నించగా అది సాధ్యపడలేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు, గత నెల (మార్చి) 9వ తేదీన నెల్లూరు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ చెన్నై, హైదరాబాద్, రాజస్థాన్‌లలో విస్తృతంగా గాలించారు. ఈ మోసం వెనుక రాజస్థాన్‌కు చెందిన రామారామ్, అతని అనుచరులు గోగారామ్, హేమత్‌కుమార్, కైలాష్, నాగారాంతో పాటు హైదరాబాద్‌కు చెందిన వీరేశ్వరరావు, ఎం. రవి ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు వేగంగా స్పందించి ఈ నెల 25వ తేదీన రాజస్థాన్‌కు చెందిన ఐదుగురు నిందితులను, శనివారం నాడు హైదరాబాద్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ఈ సైబర్ మోసం అంతర్రాష్ట్ర స్థాయిలో జరగడంతో పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు

# ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

- మొదటి పేజీ తరువాయి

జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.
ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు" అని మోదీ తెలిపారు. ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని అన్నారు. "ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది" అని ఆయన పేర్కొన్నారు. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు.. దేశ శత్రువులకు, జమ్మూకశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. "కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు" అని మోదీ ఆరోపించారు. ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద బలమని ప్రధాని నొక్కిచెప్పారు. "ఈ ఐక్యతే ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్రదాడి తర్వాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది" అని ఆయన అన్నారు. ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు. "భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచం కూడా అనుభవిస్తోంది. ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఈ ఘోరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది" అని మోదీ వివరించారు. "బాధిత కుటుంబాలకు నేను మరోసారి హామీ ఇస్తున్నాను, మీకు న్యాయం జరుగుతుంది. కచ్చితంగా న్యాయం జరుగుతుంది. ఈ దాడికి పాల్పడిన వారు, కుట్రదారులు అత్యంత కఠినమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

పెన్ పవర్
ప్రకాశం




## ప్రమాదకర స్థితిలో కొమరోలు

# ప్రభుత్వ పశు వైద్యశాల







**పూర్తిగా దెబ్బతిన్న పిల్లర్**

**పైకప్పు పెచ్చులు ఊడిపోయి బయటకు కనిపిస్తున్న ఇనుప చూవ్వలు**

**భయాందోళనలో పశువైద్య సిబ్బంది, పశుపోషకులు**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 27**

కొమరోలు లోని పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. దీనితో పశు వైద్య సిబ్బంది, పశు పోషకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొమరోలు లో ప్రభుత్వ పశు వైద్యశాల కొరకు 2002 లో నూతన భవనం నిర్మించారు. అప్పటి శాసనసభ్యులు పిడతల సాయి కల్పనారెడ్డి ,పార్లమెంటు సభ్యులు భూమ నాగిరెడ్డి, కొమరోలు మండలాధ్యక్షులు సారే శేష నరసింహనాయుడు తో పాటు పలువురు అధికారులు నూతన భవనానికి 2002 అక్టోబర్ 5వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం తదితర కారణాల వల్ల పశు వైద్యశాల భవనం గత ఐదేళ్లుగా శిథిలావస్థకు చేరి ఆందోళన కలిగిస్తున్నది. బయట వరండా కొరకు ఏర్పాటు చేసిన పిల్లర్లలో ఒక పిల్లరు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి .అలాగే బయట వరండా చుట్టూ కూడా పైకప్పు దెబ్బతిని అధ్వాన్నంగా మారింది. ఇక లోపల గదుల పై కప్పులు కూడా పూర్తిగా దెబ్బతిని కాంక్రీటు పెచ్చులు ఊడిపడి కాంక్రీట్కు వేసిన ఇనుక చూడలు బయటకు కనిపిస్తున్నాయి .దీనితో ప్రమాదకరంగా మారిన పశు వైద్యశాల భవనం, ఎప్పుడు కూలుతుందోనని పశువైద్య సిబ్బంది పశుపోషకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం సంభవించి ప్రాణం నష్టం జరగకముందే ,సదరు ప్రభుత్వ పశు వైద్యశాల భవనాన్ని ఖాళీ చేసి మరొక చోట నిర్వహించాలని పశుపోషకులు కోరుతున్నారు. అంతేగాక ప్రమాదక స్థితిలో ఉన్న పశువైద్యశాల భవనాన్ని కూలగొట్టి కొత్త భవనం నిర్మించాలని పశు పోషకులు కోరుతున్నారు.

## అర్హులందరికీ ఉపాధి

# హామీ పనులు కల్పించాలి

- కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు మంచి రోజులు
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 27**

అర్హులైన ప్రతి ఒక్కరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ నరేగా, డ్వాక్రా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు, చేపడుతున్న పనులు తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాల న్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పని దినాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం కల పనులపై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పంపిణీ చేసే మొక్కల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం నిబంధనలను పాటిస్తూ పనులను చేపట్టాలని,లక్ష్యాల సాధన లో నిర్లక్ష్యం తగదన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డ్వాక్రా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

# మోడీకి ప్రజల ప్రాణాల కన్నా.. ఎన్నికలే మిన్న...

- పహల్గామ్ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం
- దేశంలో మనుస్మృతి రాజ్యాంగ అమలు కు బిజెపి ఉరుకులు
- అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిగా దేశంలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఐక్యంగా ముందుకు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 27**

దేశంలో ప్రజల మానప్రాణాల కన్నా, ప్రధాని మోడీకి ఎన్నికలే ముఖ్యమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కే. రామకృష్ణ మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం లో 28 మందిని ఉగ్రవాదులు పొట్టని పెట్టుకోవటం ప్రతి ఒక్కరు ఖండించాల్సిన విషయం అన్నారు. ఘటనపై కేంద్రం వెంకనే స్పందించి ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భద్రత లోపాల వైఫల్యాల కారణంగా ఘటన చేసుకుందని ఒప్పుకోవటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. అయితే ఆ సమావేశంలో ప్రధాని మోడీ హాజరుకాకుండా, బీహార్ ఎన్నికల సమావేశంలో పాల్గొనడం దుర్మార్గమన్నారు. దేశంలో కులాల మాతాల మధ్య చిచ్చుపెట్టి పాలన




సాగించాలని చూస్తుందన్నారు. ఉగ్రవాదులు కూడా లౌకికత్వంతో కూడిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ ఘాతకం తలపెట్టిందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో టెర్రలిస్టుల భారీ నుండి సయ్యద్ హుస్సేన్ అనే యువకుడు బాధితులను కాపాడేందుకు ప్రయత్నించి బలైయ్యారన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సోదర భావంతో మెలుగుతున్నారన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ రాజ్య కాంక్షను కొనసాగించేందుకు మనుస్మృతి రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో పారదర్శకత లోపించిందన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు జగన్ పై రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నటుతున్నారని, రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేస్తున్నారని విమర్శించారన్నారు. అలాగే జగన్ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలతో పారదర్శకత లేని ప్రభుత్వం నడిచిందని విమర్శించారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు కూడా జగన్ బాటలోనే పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతి పున శంకుస్థాపన కోసం వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోడీని ఆహ్వానిస్తున్నారన్నారు. అయితే మోడీ గతంలో రాష్ట్ర రాజధానికి కేంద్రం నుండి నిధులు కేటాయిస్తాన్ని హామీ ఇచ్చారు అన్నారు. తిరిగి ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు అన్నారు. రాజధాని నిర్మాణం నుండి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూరంగా జరిగిందన్నారు. ప్రస్తుతం అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి, హెడ్స్ నుండి, కె ఎఫ్ డబ్ల్యూ నుండి రూ. 31 వేలకోట్లను అప్పులు తీస్తున్నారు అన్నారు. మరో రూ. 30 వేల కోట్ల అప్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గోదావరి టు బరం చర్ల ప్రాజెక్టుకు మరో రూ. 80 కోట్లు అప్పు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అప్పులన్నీ రాష్ట్ర ప్రజలపై భారం కాదా అని ప్రశ్నించారు.

అప్పులపై కోటపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పేరుతో పలు కంపెనీలకు రూపాయికి, 99 పైసలకు ఎకరం వంతున కట్ట పెట్టడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పాలనలో పారదర్శకత లోపించింది అన్నారు. ఇరిగేషన్ రంగానికి అసలు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. కొద్దిపాటి నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఆగస్టు నెలలో సిపిఐ రాష్ట్ర 28 మహాసభలు ఒంగోలులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలలో దేశ, రాష్ట్ర రాజకీయాలపై, ప్రజా సమస్యలపై, చేపట్టాల్సిందే కార్యాచరణ పై చర్చ జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజిఈఏ ఒంగోలు తాలూకా ప్యానెల్ ఏకగ్రవ ఎన్నిక



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 27**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలూకా ఎన్నికలు ఆదివారం స్థానిక ఒంగోలు ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ లోని సంఘం భవనంలో జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా షేక్ మసూద్ అలీ, సహాయక ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఒకే ప్యానెల్ నుండి నామినేషన్లు దాఖలు కావడంతో ఏపీజిఈఏ ఒంగోలు తాలూకా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయినది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక అతిధిగా విచ్చేసి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం వివరాలు ఒంగోలు తాలూకా ప్యానెల్ అధ్యక్షులు అనుమాల సురేష్, కార్యదర్శిగా కె. శ్రీదేవి, కోశాధికారి డాక్టర్ జి. వెంకటరామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వనజ, ఉపాధ్యక్షులుగా ఆర్ శ్రీనివాసరెడ్డి, కె.అంకబాబు,జె చంద్రశేఖర్,షేక్ కరిముల్లా, యం.వి. బాబురావు, డి. రాజ్యలక్ష్మి, బి. గౌరీ ఆర్.సుధాకర్, యస్.కె జోహార్ వలి, జాయింట్ సెక్రెటరీలుగా కే ప్రసన్న, ఏ హరిబాబు, కే సందీప్, కే ప్రతిమ, జి.సుజాత, యం. సునీత, డి.మాచిరాజు లు ఎన్నికయ్యారు.

# నేటి నుండి బేస్తవారిపేట గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి తరగతులు

గ్రంధాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పొందాలి

గ్రంథ పాలకులు పి వి సుబ్బారెడ్డి



**బెస్తవారిపేట,పెన్ పవర్ ఏప్రిల్ 27**

బెస్తవారిపేట గ్రంధాలయం నందు వేసవి శిక్షణ తరగతులు విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం నుండి జూన్ 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు బేస్తవారిపేట గ్రంథ పాలకులు పి వి సుబ్బారెడ్డి తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థిని విద్యార్థులకుఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.బేస్తవారిపేట గ్రంథాలయంలో నిర్వహించినటువంటి శిక్షణ శిబిరానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆయన కోరారు. విద్యార్థిని విద్యార్థులకు స్టోరీ మరియు కథలు వ్రాయించడం,కథలు చదివించడం స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులచే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రంథ పాలకులు పి వి సుబ్బారెడ్డి తెలిపారు.

# ఉగ్ర దాడిని నిరసిస్తూ పొదిలిలో జనసేన మౌన కార్యక్రమం

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 27**

కాశ్మీర్ లోని పహాల హాం వద్ద ఉగ్రవాదులు జరిపిన టూరిస్టుల ఊచకోతకు నిరసిస్తూ ఆదివారము నాడు పొదిలిలో జనసేన పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది ఆ పార్టీకి చెందిన నాయకులు హల్చల్ జహీర్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు నల్ల బ్యాడ్జీలు ధరించిన జనసేన నాయకులు, కార్యకర్తలు మౌనంగా తమ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది వి నాగరాజు తో పాటు పలువురు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వృత్తి విద్య సర్టిఫికెట్లు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 27**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులకు సమగ్ర శిక్ష-స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు జాతీయ నూతన విద్యా విధానంలో భాగముగా ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకంలో భాగంగా ఈనెల 3 నుండి 22వ తేదీ వరకు వృత్తి విద్య కోర్సుకు సంబంధించిన ఐటీ/ఐటెస్ కోర్స్ నకు ఇంటర్సిటీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసాబేగం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్న ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్.



ఖాదరున్నిసాబేగం మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ హుస్సేన్ బీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు స్వశక్తితో ఎదిగేందుకు వృత్తి విద్య నైపుణ్యాలు దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు కొత్త నైపుణ్యాలు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా జాతీయ నూతన విద్యా విధానములో భాగంగా పీఎం శ్రీ పథకాన్ని అమలు చేసిందని విద్యార్థినీ విద్యార్థులకు ఈ వృత్తి విద్య కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైరర్ రాధాకృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు 20 నుండి ఒంగోలులో

# సిపిఐ రాష్ట్ర మహాసభలు

- పార్టీ శత జయంతి సందర్భంగా రాష్ట్ర మహాసభలకు ప్రాముఖ్యత
- రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపు




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 27**

ఆగస్టు 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు పోరాటాల పురిటి గడ్డ అయిన ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించేందుకు సిపిఐ రాష్ట్ర సమితి నిర్ణయించుకున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ శతజయంతి సందర్భంగా ఒంగోలులో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. వామపక్ష ఉద్యమంలో రాష్ట్రానికి అత్యధిక రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య, 80 రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు వంటి రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన ఘనత ప్రకాశం జిల్లాది అన్నారు. 92 వసంతాల అన్న నల్లూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పార్టీ వంద సంవత్సరాల వేడుకలలో, ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల వ్యాపారవేత్తలు తమ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించి రాష్ట్ర మహాసభకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు తొలిసారిగా ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీ నాయకులే కాకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం కావాలని కోరుకోవడం ఆహ్వానించి తగ్గ విషయం అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో అద్భుతమైన పోరాటాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు అనేక చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సిపిఐ పోరాటాల ఫలితమే అన్నారు. దేశంలో కార్మికులకు యూనియన్లను ఏర్పాటుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చింది సిపిఐ అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర మహాసభలలో ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దాదాపు వెయ్యి మంది కళాకారులతో, 100 గొంతుకులతో, 100 స్వరాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఓట్లు తెలిపారు. అలాగే ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారం ఆంజనేయులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి సుభాన్ నాయుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే నాగేశ్వరరావు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, ఎస్ టి యు నాయకులు రఘునాథ్ రెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పీకే రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా లతో పాటుగా పలువురు పార్టీ 28 రాష్ట్ర మహాసభల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నాయకులతోపాటు, జిల్లాలోని పార్టీ నాయకత్వ శ్రేణులు, ఒంగోలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు మంగమూరు డొంక ఏరియాలో విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 27**

గాంధీనగర్, శివాజీనగ్,హరిహర నగర్, జెడ్ పి కాలనీ ,మంగమూర్ డొంక,ప్రగతి నగర్,మర్రిచెట్టు కాలనీ , మిలిటరీ కాలనీ తదితర ప్రాంతాలలో సోమవారం డి-3 సెక్షన్ పరిధిలో ఉదయం 7 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగా రావు ఒక ప్రకటన లో తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ఉన్నత చదువులకు జర్మనీ వెళ్లి ...

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 27**

గిద్దలూరు మండలం కంచిపల్లె గ్రామానికి చెందిన యువతి జర్మనిలో ఉన్నత చదువుల కోసం వెళ్లి అనారోగ్యంతో మృత్యు వాత పడింది కంచిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు షైక్. మహబూబ్ బాషా, కుమార్తె రెహానా బేగం ఉన్నత చదువులకోసం జర్మనీ వెళ్లి అక్కడ హాల్ పట్టణంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. గత సంవత్సర కాలం నుండి బ్లడ్ క్యాన్సర్ తో పోరాడిన పరిస్థితి విషమించడం తో గత సోమవారం నాడు జర్మనీలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది. ఆమె మృతదేహానికి సోమవారం కంచిపల్లె గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె బంధువులు తెలిపారు. గ్రామానికి సేవాలాందించాలన్న గొప్ప సంకల్పం తో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన రెహనా బేగం మృతి చెంది కంచి పల్లె గ్రామస్తులందరిని శోకసముద్రంలో ముంచేసింది.



# గ్రంధాలయంలో నేటి నుండి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

## గ్రంథపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి

**గుడ్లూరు, పెన్ పవర్, ఎప్రిల్ 27:**

నేటి నుండి అనగా 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు స్థానిక ఎర్రాప్రగడ గ్రంధాలయం నందు వేసవి శిక్షణ తరగతులు జరుగునని శాఖా గ్రంధాలయం గుడ్లూరు గ్రంథపాలకులు యల్.ప్రభాకరరరెడ్డి ఆదివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి నుంచి అనగా సోమవారం నుండి జూన్ 6వ తేదీ వరకు చేయతలపెట్టిన చదవటం మాకిఇష్టం కార్యక్రమంలో భాగంగా




విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం/తరగతులు ( సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం) నిర్వహించబడుచున్నదని ఆయన తెలిపారు. కావున గుడ్లూరు గ్రామంలోని 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రవ ఎన్నిక





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 27**

ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికలు ప్రకాశం జిల్లా ఫైనాన్సియల్ కాంప్లెక్స్ ఆదివారం ఒంగోలులో జరిగాయి. ఈ ఎన్నికలకు నెల్లూరు జిల్లా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. కిరణ్ కుమార్ ఎన్నికల అధికారి గా వ్యవహరించారు. నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి యన్ వి కృష్ణ , కార్యదర్శి ఒంగోలు జిల్లా ట్రెజరీ లో సీనియర్ అకౌంటెంట్ పి అంక బాబు, సహాధ్యక్షులు గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి పి వి యల్ యన్ వరకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు జిల్లా ట్రెజరీ లో సీనియర్ అకౌంటెంట్ కె. లావణ్య, ఉపాధ్యక్షులు బి అక్కేశ్వర రావు, యస్ కె కరిముల్లా, కె వెంకటేశ్వర్లు, మహిళా సంయుక్త కార్యదర్శులుగా పి. హేమలత, కె ప్రసాద్ చంద్ర, డి. అనిల్, కోశాధికారి గా జిల్లా కె. రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సి.హెచ్. ఫణీంద్ర, ఐ కిషోర్ బాబు, ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికల కు ఉప ఎన్నికల అధికారి గా సి హెచ్ విజయ కృష్ణ, పరిశీలకులు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమణా రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర నాయకులు పాముల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అభినందనలు ఆంధ్ర ప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కు నూతనంగా జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ట్రెజరీ ఉద్యోగులకు ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎప్పుడూ అండగా ఉంటుందని శరత్ బాబు, ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి లు పేర్కొన్నారు.

## టెన్త్‌లో మంచిమార్కులు సాధించిన లక్ష్మి ప్రియను సత్కరించిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 27**

రాచర్ల మండలం ఆకవీడు జెడ్పీ హై స్కూల్, లో చదువుకున్న విద్యార్థిని బచ్చిగారి లక్ష్మి ప్రియ, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి. 600 మార్కులకు 593 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకును సంపాదించింది. ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకొని, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేకంగా ఆ బాలికను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "లక్ష్మి ప్రియ వంటి ఆణిముత్యాలు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం అని, లక్ష్మి ప్రియ ప్రతిభకు అనుగుణంగా ట్రిబుల్ ఐ టీ లో సీటు లభించే అవకాశం ఉందని, అక్కడ కూడా మరింత కృషి చేసి, తన ప్రతిభతో గర్వకారణంగా నిలవాలి," అని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆకవీడు జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ రావు, విద్యార్థిని తండ్రి శేఖర్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం ,ఇతర విద్యార్థులు పాల్గొన్నారు. లక్ష్మి ప్రియ ఈ సందర్భంలో తన విజయం గురించి స్పందిస్తూ, "ఇది తన తల్లిదండ్రులు , పాఠశాల ఉపాధ్యాయుల మద్దతు వల్ల సాధ్యమైందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సాధించి తన ఊరుని, పాఠశాలని గర్వపడేలా చేస్తాను," అని తెలిపింది.

## విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి...

**యన్ ఎస్ ఎస్ ముగింపు సమావేశంలో శ్రీవిద్య**



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 27**

విద్యార్థులు విద్యతో పాటు సేవాదృక్పథం అలవర్చుకోవాలని యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్య అన్నారు. కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా శీలంవారి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో శ్రీవిద్య మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామంలో పారిశుద్యం ,బ్లీచింగ్,రైతులకు విత్తనాలు,పంటల సాగు ,ఎరువుల వాడకం పై అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నారాయణ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2013 చట్టం ఆధారంగా అసైన్మెంట్ భూములకు, పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం చెల్లించాలి

**చేవూరు నిర్వాసితుల సమస్యల సాధన కమిటీ డిమాండ్**



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 27**

2013 చట్టం ఆధారంగా పట్టా భూములతో సమానంగా, అసైన్మెంట్ భూములకు కూడా ఎకరాకు 23 లక్షల రూపాయలు చెల్లించాలని, చేవూరు నిర్వాసితుల సమస్యల సాధన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారము చేవూరు సాయి పబ్లిక్ హైస్కూలు ఆవరణలో బాసం వెంకటేశ్వర్లు అధ్యక్షతన సాధన కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2013 చట్టంలో పట్టా భూములతో సమానంగా అసైన్మెంట్ భూములు కూడా నష్ట పరిహారం చెల్లించాలని ఉన్నప్పటికీ, చట్టాన్ని విస్మరించి ఎకరాకు 21లక్ష 80 వేల రూపాయలు ఇవ్వడం సరైనది కాదని ఆయన అన్నారు. పేదలకు రావాల్సింది ఇవ్వకుండా, కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చే ప్రయత్నం సరైనది కాదన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని ఎకరాకు 23 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి కాలంలో రెవెన్యూ అధికారులు అనేక అవకతవకలకు పాల్పడ్డారని, దీనివలన దళితులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్కిలగుంట అన్నయ్యకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ, రెవెన్యూ అధికారుల చేతివాటం వల్ల అక్కిలగుంట చిన్నమ్మ, వెంకమ్మ అనువార్లకు, వీలునామా ఉంది అనే పేరు తోటి లక్షలు వారి అకౌంట్లో జమ చేయడం ఎంతవరకు సబబు అని ఆయన అధికారులను ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తిరిగి వాళ్ళ దగ్గర నుండి డబ్బు వాపస్ తీసుకొని, అక్కిలగుంట చిన్నయ్యకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి సమయంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేపట్టాలని, అవినీతికి పాల్పడిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి డబ్బులు జమ చేయాలని ఈ సందర్భంగా సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రామాయపట్నం పోర్టు రోడ్డు నిర్మాణం కోసం, దళితులు ఇచ్చిన భూములు సర్వేనెంబర్ 553 ,591, లకు రాతిచెరువు మల్లాయగుంట భూములకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. గతంలో రెసిడెన్షియల్ జోన్ లో ఉన్న, 582, 583, 586 లలోని పొలాలకు ఫిబ్రవరి 28వ తేదీన భూసేకరణ చేస్తామని నోటిఫికేషను ఇచ్చారని, సర్వే నెంబర్లను భూసేకరణ నుండి మినహాయించి తిరిగి, డి నోటిఫికేషన్ ఇవ్వాలని ఫర్ డిమాండ్ చేశారు. ప్రజల నివాస ప్రాంతం నుండి 200 మీటర్లు మినహాయించి భూసేకరణ చేయాలని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు కూడా నష్టపరిహారం చెల్లించాలని, అన్ని వనరులు ఉన్న చేవూరు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మౌలిక వసతుల కల్పన కోసం పోర్ట్ సిటీగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై విఆర్వో దగ్గర నుంచి కలెక్టర్ వరకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు అందజేశామని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదని, మరొక్కసారి మే 5వ తేదీన, కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేస్తామని, అప్పటికి కూడా పరిష్కారం కాకపోతే, ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని సాధన కమిటీ నాయకులు తెలిపారు. సమావేశంలో నూతల పాటి వెంకటేశ్వర్లు, ఇరువురి బ్రహ్మయ్య, యల్లంటి వెంకటేశ్వర్లు, రమణారావు, పిచ్చయ్య, చేవూరి రాజగోపాల్, అక్కిల గుంటదానియేలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాద దాడి దారుణం

**చంద్రశేఖరపురంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపిన జనసేన పార్టీ నాయకులు**




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 27**

జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేసి చంపడం దారుణమని మండల జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చంద్రశేఖరపురం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు విచక్షణారహితముగా కాల్పులు జరిపి 28 మందిని పర్యాటకులను చంపడం దారుణమని అన్నారు. దాడిని నిరసిస్తూ మృత్యువులకు సంతాప సూచికంగా పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేయడం జరిగిందని తెలిపారు. మారణకాండకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినముగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి దుశ్చ ర్యలను యావత్తు సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. మృత్యుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ప్రభుత్వము వారిని ఆదుకోవాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో జనసేన పార్టీ నాయకులు ఉల్లిపాయల సుబ్బరాయుడు, పొర్లా రాంబాబు, బలబద్ర రాంబాబు, బలబద్ర రమేష్, ఊసా మౌలయ్య, ఊసా అల్లూరయ్య, సంగిశెట్టి సాయి, జలకర నారాయణ, బత్తుల మల్లికార్జున, సంగిశెట్టి మహేష్, సంగిశెట్టి శివమణి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'నల్లూరి 'అధ్యక్షునిగా సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల కమిటీ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 27**

సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) అధ్యక్షునిగా ఆగస్టు 20 నుండి 24వ తేదీ వరకు ఒంగోలులో నిర్వహించే సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆహ్వాన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు పీజే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యనిర్వహక కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ట్రెజరర్ గా సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తో ఆహ్వాన కమిటీ ఎన్నికయింది. అలాగే ప్యాట్రన్ గా ఏపీయు డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, మహా టీవీ అధినేత మారెళ్ళ వంశీకృష్ణ, ప్రముఖ సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత, నటులు మాదాల రవి, ప్రముఖ సినీ డైరెక్టర్ బాబ్జి, మద్దినేని రమేష్, గడ్డం కోటేశ్వరరావు, ఎన్ అంజయ్య, సిహెచ్ కోటేశ్వరరావు, రావుల వెంకయ్య తో పాటుగా పార్టీ జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ, మండల కమిటీ, ప్రజాసంఘాల నాయకులతో ఏకగ్రీవంగా ఏర్పాటయింది.




## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో పూజలు






**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 27**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్ట పాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు భక్తులు భక్తి శ్రద్ధలతో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్య నిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు,శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచా మృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్ , దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలల తో అలంకరణ చేసి ప్రధాన అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అరటి ఆకులతో భక్తులకు అన్న ప్రసాదవితరణ కార్యక్రమంలో భాగంగా శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్య నిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు భక్తులకు ప్రత్యేకంగా వడ్డించారు. ఈ సంధర్భంగా భక్తులు ఈఓ నరసింహబాబును అభినందించారు. ఈకార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, దేవస్థానంసిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 27 :**

ఎడ్లపాడు గ్రామంలో ఆదివారం షుగర్ బిపి వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బాసట సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు లింగమల్లు మోహన్ భాస్కర్ , డాక్టర్ గుంటుపల్లి భవ్యతేజపాల్గొని రోగులకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. గ్రామంలోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 230 మంది హాజరయ్యారు. ముందుగా వ్యాధిగ్రస్తులకు ఆహార నియమాలు మందుల వియోగంపై వైద్యులు అవగాహన కల్పించారు. అనంతరం రెండు నెలలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాసట ప్రతినిధులు నూతలపాటి కాళిదాసు, స్వామినేని శ్రీనివాస్, కేత రామబ్రహ్మం, ముత్తవరపు రవీంద్ర,



వేణుగోపాల్, గోనుగుంట్ల కిరణ్, రావి సురేష్ బాబు, చిట్టిపోతు రంగారావు, రావూరి సురేష్, కోయ రామోజీరావు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# సమాజహితం కోసం జర్నలిస్టుల కృషి అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు
### ఏపీయూడబ్ల్యూజే అనుబంధప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు లస్సీ, మజ్జిగ పంపిణీ
### రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్న జర్నలిస్టు సంఘ నాయకులు









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 27 :**

పేద ప్రజలకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని, వృత్తిపరంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలు చేపట్టడంఅభినందనీయమని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మజ్జిగ, లస్సీ ని ఒకటో డివిజన్‌లో కమిషనర్ చేతుల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యల్ని వెలికి తీసే బాధ్యత నిర్వహించడమే కాకుండా, సమాజ సంక్షేమం కోసం కూడా ముందడుగు వేస్తుండటం అభినందనీయ మన్నారు. పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వేసవిలో వారి సేవలు గుర్తించి జర్నలిస్టు సంఘం స్పందించిందని వెల్లడించారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్, కార్యదర్శి షేక్ దరియావలి మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ ఇచ్చిన పిలుపు మేరకు వేసవి లో లస్సీ, మజ్జిగ పంపిణీకార్యక్రమాలుకొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజానికి మంచి జరగాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులుఎల్లప్పుడుపని చేస్తుంటారని, ఇందులో భాగంగానే తాము ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమతో కలిసి నడుస్తున్న క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ రమణ రావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు, తోట మల్లికార్జునరావు ,కొండెపాటి రమేష్, పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, అమ్మనబ్రోలు శివనారాయణ, రావిపాటి రాజా, నరసింహల శ్రీకాంత్ ,శానిటేషన్ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీ.... నలుగురుకి తీవ్ర గాయాలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 27**

చిలకలూరిపేట నుంచి నరసరావుపేట వెళ్లే రాష్ట్ర రహదారి పై రోడ్ ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్నాయి. పట్టణం లోని గుండయ్య తోట కు చెందిన వారు ఆదివారం నెమలిపూరి వెళ్లి తిరిగి వస్తున్నా సమయం లో నరసరావుపేట రోడ్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురు గా వస్తున్న ఆటో వీరి ఆటోను ఢీ కొంది. ఈ ప్రమాదం లో రెండు ఆటోలు ముందు భాగం పూర్తి గా ద్వాంస మైంది. ఘటన స్థలానికి చేరుకున్న చిలకలూరిపేట అర్బన్ పోలీస్ లు గాయపడిన వారిని ఆసుపత్రి కి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదం జరగడం తో ట్రాఫిక్ కొంతమేరా నిలిచిపోయింది.పోలీస్ లు ట్రాఫిక్ ను క్లియర్ చేసి వాహన దారులకు ఇబ్బందులు లేకుండ చర్యలు తీసుకున్నారు.

## ఉగ్రదాడిలో అమరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 27**

కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది ఆదివారం సాయంత్రం మండలంలోని కంబాలపాడు గ్రామం వద్ద గల బెల్లంకొండ కళాశాల విద్యార్థులు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద అమాయకులైన 26 మంది టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఉగ్రవాదులు వారిని హతమార్చడం దుర్మార్గమైన చర్యగా ఆమె అభివర్ణించారు ఇటువంటి ఉగ్రవాద సంఘటనలు ప్రపంచానికే తలవొంపులుగా మారుతున్నాయని ఆమె చెప్పారు ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించే విధంగా చర్యలు చేపట్టాలని విజయలక్ష్మి కోరారు ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.



## మదన వేణుగోపాలుడికి రానున్న పూర్వవైభవం

### ఉగ్ర నరసింహుడి ఆదేశాలతో, శ్రీగిరి రాజు ఆలోచనలతో జరగనున్న బ్రహ్మోత్సవాలు
### 17 సంవత్సరాల తరువాత తిరిగి జరగనున్న బ్రహ్మోత్సవాలు
### బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ సామాజిక వర్గాల నాయకులతో సమావేశమైన ఈవో శ్రీ గిరిరాజు





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 27**

పట్టణంలో 500 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ప్రసిద్ధ పురాతనాలయం శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయం. కోట్లాది రూపాయల ఆస్తులు, వందల ఎకరాల భూములు కలిగిన పామూరు పట్టణంలోని ఏకైక ఆలయం. వివిధ కారణాలతో సుమారు 17 సంవత్సరాలుగా నిలిచిపోయిన బ్రహ్మోత్సవాలు ఎట్టకేలకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో ఈవో శ్రీ గిరిరాజు నరసింహ బాబు సూచనలతో, పట్టణ ప్రజల సహకారంతో తిరిగి 2025 జూన్ నెలలో జరపాలని నిర్ణయించడం శుభసూచకమని పట్టణ ప్రజలు ఆనందోత్సవాల మధ్య వ్యాఖ్యానించారు. దైవభక్తి ఎక్కువగా ఉండే కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవ తీసుకొని స్వామివారికి బ్రహ్మోత్సవాలు చేయాలని సంబంధిత దేవాదాయ శాఖ అధికారులకు సిబ్బందికి సూచించడంతో ఈవో శ్రీ గిరిరాజు నరసింహ బాబు వేగంగా పావులు కదిపి బ్రహ్మోత్సవాలు నిర్వహించే విధంగా అందరినీ సన్నద్ధులుగా చేయడం జరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటలకి స్థానిక శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో పుర ప్రముఖులతో, నాయకులతో ఈఓ గిరిరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బైరెడ్డి జయరామిరెడ్డి,బోయళ్ళ నారాయణరెడ్డి, తడిక మళ్ళ సుబ్బారావు, కోటా నరసింహారావు లు మాట్లాడుతూ ఇన్నేళ్లకు శ్రీ మదన వేణుగోపాల స్వామికి బ్రహ్మోత్సవాలు చేయాలని సంకల్పించడం స్వామివారు ఈవో శ్రీ గిరి రాజును ఆవహించి బ్రహ్మోత్సవాలు చేపించుకోవాలని ఆదేశించినట్టు అనిపిస్తుందని వారన్నారు. హైందవ సోదరులు సనాతన ధర్మాన్ని అనుసరించి, అన్ని సామాజిక వర్గాలు కలిసి పెద్దల, అధికారుల సలహాలతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, కొండిశెట్టి రమణయ్య, పువ్వాడి రామారావు, ఆలయ అర్చకులు నారాయణ%ళి% సత్యబాబు, మహంకాళి ప్రసాద్ శర్మ, మెంటా నరసింహారావు, పందిటి హరీష్ , పిడుగు శ్రీనివాసులు, గుత్తి రాజా, తడికిమళ్ళ హరి, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పందిల్లమ్మ దేవాలయంలో చోరీ



**వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 27**

వేటపాలెం మండలంలోని పందిల్లపల్లి శివారులో వేంచేసి ఉన్న పందిల్లమ్మ తల్లి దేవాలయంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి వెళ్లిన పూజారికి గుడి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి గ్రామ పెద్దలకు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దుండగులు ఆలయంలోని బీరువాను పగలగొట్టి అలానే అమ్మవారి వెండి కళ్ళు మరియు వెండి వస్తువులను అపహరించినట్లు గుర్తించారు. అలానే హుండీ ని సైతం దుండగులు తీసుకువెళ్లినట్టు గమనించారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాలు ప్రకారం హుండీ లో సుమారుగా 50వేలకు పైన నగదు తో పాటు 500 గ్రాముల వరకు వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు తెలియజేశారు. వేటపాలెం ఎస్సై క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. అలానే ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



## పొదిలిలో మంకీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 27**

ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్న మంకీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నాడు బిజెపి నాయకులు వీక్షించారు పొదిలిలోని బెల్లంకొండ నగర్ లో ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు వీక్షించారు అలాగే మంకీ బాత్ కార్యక్రమం పట్ల పలువురు విద్యార్థులకు విజయలక్ష్మి అవగాహన కల్పించారు మంకీ బాత్ కార్యక్రమంలో ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సలహాలు సూచనలు అందరికీ ఆచరణీయమని విజయలక్ష్మి చెప్పారు భారతదేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాల్సి ఉందని ఆమె చెప్పారు అలాగే మంకీ బాత్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు అలాగే భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త కస్తూరి రంగరాజన్ ను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు అలాగే భారత దేశ సార్వభౌమత్వ పరిరక్షణ, ఐక్యత, సహనం లాంటి అంశాలను ప్రధాని నరేంద్ర మోడీ మంకీ భారత ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీల ఎన్నికలు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 27**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని అంబవరం కొత్తపల్లి, అంబవరం, రేగులచెలక గ్రామపంచాయతీలలో టిడిపి గ్రామ కమిటీలు ఎన్నికలు నిర్వహించారు. నిర్వహించిన ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబవరం కొత్తపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా ముద్దులూరి వెంకట రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకటసుబ్బయ్య అంబవరం గ్రామ పార్టీ అధ్యక్షులుగా గుంటిమడుగు వెంకట రామరాజు, ప్రధాన కార్యదర్శిగా రుద్రరాజు రాజేంద్ర, రేగులచెలక గ్రామ పార్టీ అధ్యక్షునిగా బొట్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా తులాబందుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పునుగుపాటి రవికుమార్, వెంకట నరసరాజు, చావా చంద్రశేఖర్, విక్రమ్, అట్లూరి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## కావలి అభివృద్ధికి
# విపిఆర్ సహకారం మరువలేనిది

### కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తాను.
### టిడిపి, బిజెపి, జనసేన ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.





**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 27**

కావలి అభివృద్ధికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్, బిజెపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బుడంగుంట మీదుగా జగనన్న కాలనీ వైపు ముసునూరులో పమిడి కాలేజీ స్కూల్ దగ్గర హైవే ఎక్కేలా కావలి బైపాస్ కు, కావలి ట్రంక్ రోడ్డు విస్తరణ కు ఎంపీ కృషి చేయడం జరిగిందని తెలిపారు. అతిపెద్ద బిపిసిఎల్ పరిశ్రమ రావడానికి కృషి చేసింది కూడా ఎంపీ వేమిరెడ్డి అని తెలిపారు. కావలి ట్రంక్ రోడ్డు విస్తరణలో డ్రైన్ టు డ్రైన్ కి రూ.17 కోట్ల మంజూరయి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. బైపాస్ కోసం అధికారులు వచ్చి పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే బైపాస్ కూడా మంజూరు కాబోతుందని తెలిపారు. అల్లూరు ప్రాంతంలో కూడా బైపాస్ రావాల్సిన అవసరం ఉందని, అల్లూరుకు ఆ రోడ్డు కూడా వేస్తే మన కావలి లో ఇక రోడ్ల పరంగా ప్రజలకు ఏ రకమైన అసౌకర్యంగా జరగకుండా ఉంటుందని తెలిపారు. ఆ రోడ్డు కూడా వచ్చేలా చూడాలని ఎంపీ ని కోరారు. అల్లూరు నగర పంచాయతీకి సెంట్రల్ లైటింగ్ కూడా ఎంపీ చొరవతో మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆగిపోయిన దామవరం ఎయిర్ పోర్టు భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అయిందని తెలిపారు. రూ.30 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. %జు%బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ని ఇక్కడ పెడితే 10వేల మందికి ఉద్యోగాలు అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని, నేను ముఖ్యమంత్రికి నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. వేమిరెడ్డి, బీద రవిచంద్ర, బీద మస్తాన్ రావు తో కలిసి తప్పకుండా అతి తొందరలో బిట్రగుంటకు కూడా ఒక శుభవార్తని అందించే కార్యక్రమానికి నాంది పలకబోతున్నామని అన్నారు. ఇద్దరి ధ్యేయం ఒకటే అని ఈ కావలిని అభివృద్ధి చేయటమే అని, అది నిరంతరం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గా 10 నెలల కాలం పూర్తఅయిందని, కార్యకర్తల జీవితాల్లో వెలుగులు నింపటానికి, వారి సంక్షేమానికి త్వరలో ఒక కార్యాచరణ చేపట్టి, సహకారాలు అందిస్తామని తెలిపారు. కావలి గడ్డ మీద చేసే ప్రతి పని బిజెపి, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలకు ఇచ్చేలా చూస్తానని తెలిపారు. కావలి ని కనకపట్టణం చేయడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధుసూదన్ కుటుంబానికి
# అండగా ఉంటాము

### రూ.10లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ





**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 27**

కాశ్మీర్ పహేల్ గామ్ ఉగ్రవాద ఘటనలో మృతి చెందిన మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలిపారు. ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తో కలిసి మధుసూదన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధుసూదన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాద చర్య జరగడం చాలా దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన సదుపాయాలను అందజేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అవసరమైతే కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలకు మేమంతా కట్టుబడి ఉన్నామన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని ఏరిపారేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ పాకిస్తాన్ చర్యలను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఎదుర్కొందామన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారతదేశం ఏకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

## కమ్మవారిపాలెంలో
# గ్రామ కమిటీలు ఎన్నిక

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే





**జలదంకి పెన్ పవర్ - ఏప్రిల్ 27**

జలదంకి మండలం కమ్మవారి పాలెం గ్రామంలో ఆదివారం టిడిపి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. మండలం మరియు గ్రామ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఐక్యంగా గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడాలన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ఉపేక్షించేది లేదన్నారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ కమిటీలు పార్టీ, మరియు గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, తెలుగుదేశం మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకనే ఉగ్రదాడి

### పహేల్గాం దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ -చింతల శ్రీనివాసులు









**సీతారామపురం పెన్ పవర్-ఏప్రిల్ 27**

కాశ్మీర్ ప్రహల్గాం ఉగ్రవాదుల దాడిలో అసువుల బాసిన భరతమాత బిడ్డలకు ఘన నివాళి అర్పిస్తూ ఉగ్రవాదులు దాడికి నిదర్శనంగా కూటమి ప్రభుత్వం మరియు ఇతర రాజకీయ నాయకులు ప్రజలు అందరూ కలిసి సీతారామపురం బస్టాండ్ సెంటర్ నందు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై. హిందూ ముస్లిం క్రైస్తవులు ఐక్యమత్యం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు చింతల శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు అన్నారు. దీనికి కారణం కాశ్మీర్ అభివృద్ధి చెందడమే కారణం. ఈ ఉగ్రదాడిలో మరణించిన 28 మంది భారతీయులను ఎక్కడికి అక్కడ పేర్లు అడిగి మరీ ఉగ్రవాదులు వాసవికంగా చంపారు. తరువాత ఎలీషా కుమార్ జాషువా మాట్లాడుతూ . దాడిలో మరణించిన వారికి వాళ్ళ సంతాపం తెలిపారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన వాళ్లని కఠినంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ చెన్నకేశవులు మండల క్లస్టర్ ఇంచార్జ్ వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు. టిడిపి నాయకులు పసుపులేటి వికాస్ బాబు. తోట మనోజ్. తోట ఏడుకొండలు ముస్లిం మైనారిటీ నాయకులు పెద్ద గౌస్ జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య గాంధీ. మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించాలి

### -కొడవటి కంటి భాగకుమారి

**సీతారాంపురం పెన్ పవర్-ఏప్రిల్ 27**

స్థానిక సంస్థలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి, సామాజిక న్యాయం కల్పించడానికి, స్థానిక సంస్థలకు అధికారాలను వెంటనే బదలాయించాలని సీతారామపురం సర్పంచ్ కొండవటి కంటి భాగ్య కుమారి కోరారు . ఆదివారం నాడు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం స్ఫూర్తితో స్థానిక సంస్థలకు దాఖలు పరిచిన 29 అంశాలను, అలాగే మున్సిపాలిటీలకు దాఖలు పరిచిన 18 అంశాలను, రాజ్యాంగంలో 73 ,74 రాజ్యాంగ సవరణల ప్రకారం అధికారాలు హక్కులు నిధులు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాధించాలంటే స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రోత్సహించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయంలో 50 శాతం స్థానిక సంస్థలకు కేటాయించి రాజకీయాలకు అతీతంగా గ్రామ స్వరాజ్య నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.



# ఉద్యోగ విరమణ సహజం





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 27**

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని మోపాడు టిడిపి నాయకుడు తోకల వెంకటేశ్వర్లు అన్నారు. కందుకూరు పట్టణంలోని జనార్ధన కాలనీలోని ఎంపీపీ ఎస్ స్కూలు ప్రధానోపాధ్యాయురాలుగా జి. రామలక్ష్మమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం సింగరాయకొండ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు పాల్గొని శాలువాతో సత్కరించి శేష జీవితం ప్రశాంతంగా సాగాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో ఉద్యోగం చేస్తూ, అటు కుటుంబంలోని ఇద్దరు కుమారులను డాక్టర్లుగా చేసి, సమాజానికి ఎన్నో సేవలు రామలక్ష్మమ్మ అందించారని అన్నారు.

# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బేస్తవారిపేటలో ర్యాలీ




**బేస్తవారిపేట, పెన్ పవర్, ఏప్రిల్ 27**

జమ్ము కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి ఖండిస్తూ బేస్తవారిపేట లో ఆదివారం సాయంత్రం చెక్క మాధవ కృష్ణారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలను దేశ నుంచి తరమికొట్టాలని కోరారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళి అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి చేయడం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేహల్గాం లో శాంతియుత వాతావరణం నెలకొనెలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ ర్యాలీలో మెడికల్ పవన్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామిని దర్శించుకున్న తోట చిన్న

**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 27**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ నారాయణస్వామికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో స్వామి ని చంద్రశేఖరపురం పట్టణ అధ్యక్షులు తోట చిన్న దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనాన్ని అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## పదో తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన

# హీనాకు శుభాకాంక్షలు









**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 27:**

మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన ముస్లిం ఐక్యవేదిక, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నతమైనటువంటి ర్యాంక్ సాధించిన మైనారిటీ బాలిక షేక్ హీనాను ఆదివారం స్కూలు ఆవరణంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పేద మైనారిటీ వర్గ బాలికలను చదువుల్లో రాణించే విధంగా ప్రోత్సహించి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించే విధంగా కృషి చేస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారని స్కూల్ డైరెక్టర్ షాలిని రెడ్డిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి,సామాజిక వర్గానికి సేవలు చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించిన ర్యాంకర్ ఎస్.కె హీనాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బహుమతిని అందించారు . దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని అందిస్తుందని చదువుతోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉత్తమ ఫలితం సాధించిన హీనా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుశ్యాలువాతో డైరెక్టర్ షాలిని రెడ్డిని,హీనాను సంయుక్తంగా సత్కరించారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షబ్బిర్ అహ్మద్ పూల గుత్తెను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్, లాలు, మిలిటరీ రియాజ్, షేక్ ఖాజా హుస్సేన్, ఎస్.డి.పి.ఐ మౌలానా అసదుల్లా, యస్. కె.మదర్, అలంకార్ జహంగీర్, షేక్.జిలాని, టైలర్ మహబూబ్ బాషా, షేక్.జహంగీర్ మలాంగ్, షేక్ రఫీ, న్యాయవాది ముప్పవరపు కిషోర్, యాజమాన్యం మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు షేక్ సోఫియా, షేక్ షాహినా తదితరులు పాల్గొన్నారు. రోబోటిక్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందించటానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# ఆకుపాటి పొంగళ్ళు వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 27**

వల్లూరమ్మ దేవస్థానంలో పొంగళ్ళ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీటీసీలు సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ తదుపరి పలువురు నాయకులు ఆకుపాటి వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పొంగళ్ళ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్, సిఐడి డి.ఎస్.పి ధనుంజయుడు ,ఒంగోలు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శీనన్న, ఒంగోలు మాజీ ఏఎంసి చైర్మన్ ఘన శ్యామ్ , ఫైర్ బ్రాండ్ గొర్రెపాటి శీనన్న , అక్షోభ్య డెవలపర్స్ బాలిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూ టి నాగరాజు ఒంగోలు జనసేన పార్టీకార్పొరేటర్ నగర అధ్యక్షులు మలగా రమేష్ ,రాష్ట్ర కాట్వా నాయకులు కనిగిరి పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ నియోజకవర్గ జనసేన లీడర్ వరికూటి నాగరాజు, పారిశ్రామికవేత్త గాజుల రాము , డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ శ్రీనాథ్, ప్రజాశక్తి పశ్చిమ ఇన్చార్జి వివేక్, వల్లూరమ్మ దేవస్థానం ఈవో రమేష్, సూర్య బ్యూరో గొట్టిపాటి నాగేశ్వరరావు, ఆమంచి రాజేంద్ర, చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకటరావు, సీనియర్ నాయకులు కోలా ప్రభాకర్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు కోనపురెడ్డి శివశంకర్, , ఉపాస్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి శ్రీనివాసరావు, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, డాక్టర్ పవన్ కుమార్, సాయి శశిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్ కిరణ్మయి, ఆడిట్ అసోసియేషన్ సభ్యులు ఎం వెంకటేష్, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమణయ్య, ప్రకాశం జిల్లా కేఆర్ అడ్మిన్ రామ్మోహన్, కందుకూరు కళ్యాణ్ మిత్రబృందం , చైతన్య రెడ్డి , రమణారెడ్డి, ఇరిగేషన్ అధికారి ,డి శ్రీనివాసరావు రమణారావు, పలువురు అడ్వకేట్స్ పలువురు కళాశాలల కరస్పాండెంట్లు, పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు, రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన ఆకుపాటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# బర్లీ పొగాకు రైతులను ఆదుకోండి

## - మంత్రి స్వామికి సంయుక్త

### కిసాన్ మోర్చా రైతు సంఘం నాయకుల వినతి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 27**

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం ప్రతినిధులు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని కోరారు. ఆదివారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. గతేడాది బర్లి పొగాకుకు మంచి ధర ఉండడంతో ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున బర్లీ పొగాకు సాగు చేశారని కానీ ప్రస్తుతం ధరలు తక్కువగా ఉండడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బర్లీ పొగాకు రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 27**

రోడ్డు పక్కన ఉన్న డివైడర్ కు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భూమిరెడ్డిపల్లి గ్రామ సమీపాన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. భూమిరెడ్డిపల్లి నుండి మేకల కాపరి కు భోజనం తీసుకెళు ండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు ఢీకొని గంధం రిపయల్ అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పామూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు జి జి హెచ్ ఆసుపత్రికి పత్రికి తరలించారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మృత్స్యకారులకు అండగా మరిన్ని సంక్షేమ పథకాలు



**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:27**:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అనునిత్యం కష్టపడి జీవించే మత్స్యకారుల జీవితాల్లో సంక్షేమం సాకారం అవుతుందని, దేశ మత్స్య సంపదలో 29% మన రాష్ట్రానిదే అని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మత్స్యకారులకు అండగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామని" ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలువురు నియోజకవర్గ కోటమి నాయకులు అధికారులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్య కారుల కోసం మత్స్య కారుల సేవలో పథకం ద్వారా వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదల చేయటం ద్వారా రాష్ట్రంలోని 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు,అదే విధంగా ఇటు కొల్లేరు తో పాటు రాష్ట్రంలోని మత్స్యకార గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయి అని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి మత్స్య కారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి శ్రనారా చంద్రబాబు నాయుడు ప్రారంభించటం జరిగింది, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ. 10,000 నుంచి రూ. 20,000కు పెంచామని, ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే తెలిపారు, గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు, ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది అని గుర్తు చేశారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము అని, అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామనీ, రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నెలనెలా పింఛన్లు అందిస్తున్నామనీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.పది లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామని,వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నాం అని ఎమ్మెల్యే. చింతమనేని తెలిపారు.

చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్, రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి అని, చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందనీ అన్నారు.. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందనీ, ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయిఅని, మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది అని ఎమ్మెల్యే తెలిపారు. చేపల పెంపకం వల్ల వ్యాపారులకు ఎన్నో లాభాలున్నాయి అని, అలాగే పోషకాల కోసం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలి అని, మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలి అని మత్స్య శాఖ అధికారులు కూడా సూచిస్తున్నారు అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు-సత్యనారాయణ

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 27.** వేసవి సెలవులను పురస్కరించుకొని స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అభివృద్ధి గారి వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా పుస్తకాలపై దృష్టి పెట్టడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయంలో ఉండే అనేక పుస్తకాలను సద్విని చేసుకోవడంతో పాటు వారి మానసిక వికాసానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేసి వారంతా ఈ శిబిరంలో పాల్గొనే విధంగా చూడాలని సత్యనారాయణ కోరారు.

## విద్యుత్ షాక్ కుగు రై గిరిజన యువకుడు మృతి





**రాజవొమ్మంగి, పెన్ పవర్ ఏప్రిల్ 27:** మండలంలోని పాక వెల్తి గ్రామానికి చెందిన గిరిజన యువకుడుపప్పుల శివ ప్రసాద్(18) విద్యుత్ షాక్ కు గురై వైద్యం నిమిత్తంహాస్పిటల్ కు తరలించగామృతి చెందినట్లు జడ్డంగి పోలీసులు తెలిపారు. శివ ప్రసాద్ శనివారం రాత్రి వీధి లైట్ వెలగడం లేదని వీధిలోని కరెంటు స్తంభం కు అమర్చిన లైట్ ను కర్రతో కొట్టగా కర్ర మెయిన్ వైర్ కు తగలడంఈ ప్రమాదంలో శివ ప్రసాద్ ఒళ్ళంతా కాలి తీవ్ర గాయాలతో పడి ఉండడంతో కుటుంబ సభ్యులు 108 లో ఏలేశ్వరం సిహెచ్ సి కు వైద్యం నిమిత్తం తరలించారు. శివ ప్రసాద్అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో పీఎం ప్రత్తిపాడు సిహెచ్ సి లో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 27:**స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో ఆది వారం హైటెక్ ఇన్స్టిట్యూట్ అఫ్ ట్రైనింగ్ టెస్టింగ్ సెంటర్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ కొత్తపేట ఎమ్మెల్యే సత్యనందరావు , అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధురి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువతులకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు 8 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం ద్వారా సుమారు మూడు లక్షల ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉత్తి నైపుణ్యం ఉన్న వారిని గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గోపాలపురం గ్రామంలో హైటెక్ ఇన్స్టిట్యూట్ ద్వారా వేల మంది యువకులకు శిక్షణ ఇచ్చి ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం పంపిస్తున్న గుబ్బల సూర్యనారాయణను మంత్రి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు అభినందించారు. భవిష్యత్తులో ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ సన్మానించిన దళిత సంఘాల నాయకులు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 27.** మండలంలోని వాదాలకుంట గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వల్లభనేని సత్యం నారాయణ ను పలు దళిత సంఘాల నాయకులు ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు.

సత్యనారాయణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా ఎంపికయ్యారు. విషయం తెలుసుకున్న వాదాలకుంట, వెదుళ్ళ కుంట గ్రామాలకు చెందిన పలువురు యువకులు సత్యనారాయణ స్వగ్రామము అయిన వెదుళ్ళ కుంట వెళ్లి ఆయన్ను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో సౌమ్యుడుగా పేరుగాంచిన సత్యనారాయణకు ఈ పదవి కట్టబెట్టడం ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి రాంబాబు, సాధనాల ఆనందరావు, పోలిమాటి సురేష్, కొడమంచిలి ప్రసాద్, మల్లిపూడి పెద్ద వెంకన్న, పెనుమాల శ్రీను, ఆకుమర్తి రవితేజ, మరపట్ల నవీన్, చింతలపూడి జాన్, సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు

## మేడేను పండుగల జరుపుకోవాలని

# సిఐటియు పిలుపు.



**రాజవొమ్మంగి పెన్ పవర్ ఏప్రిల్27:**..కార్మిక దినోత్సవం అయిన మే డే ను కార్మికులందరూ పండుగల జరుపుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు ఆదివారం పిలుపునిచ్చారు. రాజువమ్మంగిలో ఆదివారం సిఐటియు నాయకురాలు కె వెంకటలక్ష్మి అధ్యక్షతన సిఐటియు,ప్రజా సంఘాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నేత రామరాజు మాట్లాడుతూ. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా పని భారం పెంచి యాప్‌లు తెచ్చి అనేక రకాలుగా అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారని తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాల అమలవడం లేదని ఇచ్చిన అరకొర వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని పని భారం పెరిగిపోతుంది తప్ప వారి సమస్యలు పరిష్కారం కావాలని లేదన్నారు.మిడ్డే మీల్స్ వర్కర్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో సతమతమవుతున్న వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రులు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్పెంటర్ వర్కర్లు, పెయింటర్లు,రాడ్ బెండింగ్,కాంక్రీట్ పని ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని,వారికి రావాల్సిన సంక్షేమ బోర్డు నిధులు దారి మళ్ళి పోతున్నాయని, వారికి రావలసిన పెండింగ్ క్లైమ్ నేటికీ అందలేదని తక్షణం వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల భారం,కార్మికులు ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం స్పందచడం లేదని విమర్శంచారు.హక్కులు సాధన కొరకు పోరాటాలే మార్గమని మేడేలో అన్ని రంగాల కార్మికులను కలుపుకుని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.8 గంటల పనిదినం, కార్మికుల హక్కులపై సైదాంతిక దాడి జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక చోట్ల 10 గంటలు పని చేయించుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారని, దీనిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వాళ్లు డిమాండ్ల పరిష్కారానికి మే 20న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు ఐక్యంగా సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈసమావేశంలో అంగన్‌వాడీ,ఆశా యూనియన్,తాపీమేస్త్రీ, ఎలక్ట్రికల్,కార్పెంటర్, వ్యవసాయ కూలీ, తదితర సంఘాల నాయకులు సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు,వి భద్రం,ఏ యోహన్,పి ప్రసాద్,ఏ అమ్మిరాజు,పి సూర్యకుమారి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో.. సమావేశంలో మాట్లాడుతున్న రామరాజు.

## పుట్టగొడుగుల పెంపకంతో గిరిజన మహిళలకు ఆర్థిక అభివృద్ధి





**గంగవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 27:**పుట్టగొడుగుల పెంపకం చేపట్టటం ద్వారా మహిళలు , యువతకు ఉపాధి తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చుని హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీతా అన్నారు. ఆదివారం రంపచోడవరం మండలం ఉసిరిజోన్నల గ్రామంలో కుటీర పరిశ్రమగా గత 10 సంవత్సరాలనుండి పుట్టగొడుగుల పెంపకం చేపట్టిన్న సత్యనారాయణ అధ్యర్వంలో నవజీవన్ ఆర్గనైజేషన్ మరియు హిఫర్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో 4 మండలాల నుండి సుమారు 25 మంది రైతులకు 3 రోజులపాటు శిక్షణ అందించారు . దీనిలో భాగంగా మెదటగా వారి గడ్డిని ఏ విదంగా రెడీ చేసుకోవాలి . అదేవిదంగా వాటిని బ్యాగ్ లలో ఏ విధంగా నింపాలి . ఎటువంటి విత్తనం వాడాలి , వంటి ప్రక్రియలను ట్రైనర్ సత్యనారాయణ ప్రాక్టికల్ గా వీరితో చేయించటం జరిగింది .

హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీతా మాట్లాడుతూ ఎటువంటి విత్తనం ఎంచుకోవాలి , పుట్ట గొడుగులు ఎన్ని రకాలు , వాటికి ఏవిధంగా టెంపరేచర్ అందించాలి . డార్క్ రూమ్ లో ఎన్ని రోజులు వుంచాలి వంటి టెక్నికల్ విషయాలు వివరించారు. శిక్షణ అనంతరం వారికి సర్టిఫికేట్ లు పంపిణీ చేశారు .

ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రోజెక్ట్ కొ ఆర్డినేటర్ యస్ . శ్రీనివాస్ బి .డి .ఓ ఏం . నాగేశ్వర రావు , డి ఈ ఓ . రాంలాల్ ,సి యఫ్ లు చిన్నలుదొర , సాయి వెంకటే , సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు .

# గోపాలపురంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 27.** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఆ పాఠశాలలో 1999బి2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాడు వీరికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. వారు అందరిని వేదికపై ఏర్పాటుచేసిన ఆసనాలపై కూర్చోబెట్టారు. వారికి దుస్సాలు వాళ్ళు కప్పి ఘనంగా సన్మానించారు. ఒకరి తరువాత ఒకరు ఆ నాటి జ్ఞాపకాలను తమ గురువులు, స్నేహితులు సమక్షంలో నెమరు వేసుకున్నారు. ఒకరిని ఒకరు అంగనం చేసుకున్నారు ఆప్యాయతతో, అనురాగంతో పలకరించుకున్నారు. చతురోక్తులు విసురుకున్నారు. హాస్యాన్ని పండించుకున్నారు. ఆనాడు గురువుల దగ్గర విద్య అభ్యసించిన శిష్యులు నేడు దేశ విదేశాల్లో ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కొందరు ఉద్యోగులుగా మరికొందరు వ్యాపారవేత్తలుగా, వ్యవసాయదారులుగా ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉండడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. ముందు ముందు మరింత అభివృద్ధి చెందాలని ఉపాధ్యాయ బృందం శిష్యుల్ని ఆశీర్వదించారు. విరామం అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# వివాహిత అదృశ్యం పై కేసు నమోదు



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 27:**మండలంలోని జగ్గంపాలెం పంచాయతీ నేలదోనెలపాడు పునరావస కాలనీకి చెందిన శోభ నాగమణి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు గంగవరం ఎస్ఐ బి వెంకటేష్ తెలిపారు. నాగమణి ఈనెల 22వ తేదీ రాత్రి 11 గంటల సమయం నుండి కనిపించడం లేదని భర్త శర్మయ్య గంగవరం పోలీసుల కు ఫిర్యాదు చేశారు. గత నాలుగు రోజుల నుండి బంధువుల ఇళ్ల వద్ద చుట్టుపక్కల గ్రామాల్లో గాలించడం జరిగిందని ఆచూకీ తెలియక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని, ఆచూకీ తెలిసినవారు 9440900767 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# మాలల మహా రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 27:** మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు జయంతి సందర్భంగా మే 12 న కాకినాడ మెట్లరిన్ హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన మాలల మహారణ భేరి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు పండు అశోక్ కుమార్, కాకినాడ జిల్లా జేఏసీ అధ్యక్షులు లింగం శివకుమార్, పలువురు మాల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సీ పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాకినాడలో రాష్ట్రవ్యాప్తంగా మే 12వ తేదీన రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అధ్యక్షతన మాలల మహా రణభేరి అనే పేరుతో కాకినాడ మెక్లారిన్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలు పర్యటించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కిర్లంపూడిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల మహా రణభేరి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి భారీగా మాల కులస్తులు



భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాలు నాయకులు బుంగా సతీష్ కుమార్, కండవెల్లి లోవరాజు, కిర్లంపూడి మండల నాయకులు మర్రా చిట్టిబాబు, బులుపే గోపి, మద్దా సురేష్, కాకర అప్పారావు, దేవాబత్తుల డానియేలు, సతీష్, కండెల్ల రాజు, బోర్రా చినబాబు ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ 87వ వార్డ్ లో నిరసన ర్యాలీ




**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 27** మహా విశాఖ నగర పాలక సంస్థ 87 వార్డు పరిధిలో పెహల్గం ఉగ్రదాడిలో మరణించిన వారికి సంఘీభావం తెలుపుతూ కొవ్వతులతో ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. పెహల్గం ఉగ్రదాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తోందని , పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటనకు పరాకాష్ట. ప్రశాంతంగా ఉన్న జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ నిప్పులు పోస్తుంది. భారత్‌ను దెబ్బతీయాలని పాక్ చూస్తే మూల్యం చెల్లించుకున్నట్లే అని బోండా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ లక్కరాజు సోమరాజు టీడీపి వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన వార్డు అధ్యక్షుడు సిరిసిపల్లి కనకరాజు, బిజెపి వార్డు అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు డివి అప్పారావు, దాలయ్య, బోండా పైడిరాజు,కళ్యాణ్ చక్రవర్తి,.అప్పారావు, అఖిల్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



**గాజువాక:పెన్ పవర్ ,ఏప్రిల్ 27** జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్యంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్యలలో సర్వేశ్వం అమావాస్య ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే వారి అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలోమద్దాల అప్పారావు, కమలాకర్, కాంట్రాక్టర్ రామకృష్ణ,హిమజ, కోవిరి జానకి, చిట్టమ్మ, కుమారి, బొబ్బిలి స్వాతి, సంతు, ప్రసాద్, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు?

## పిలా శ్రీనివాసరావుకి మేయర్ అభ్యర్థిగా బి ఫాం

- జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 27 :**విశాఖ అభివృద్ధి కోసమే మేయర్ని మారుస్తున్నాం గండి బాబ్జి,మేయర్ మార్పు విశాఖ కోసమే జరుగుతుంది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలా శ్రీనివాసరావు కి బీఫాం బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైతే నాలుగేళ్లు జీవీఎంసీ వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి కుంటు పడిపోయిం దని అన్నారు. కూటమి పాలనలో విశాఖను అభివృద్ధి అభివృద్ధి చేయాలనే దృక్పథంతో కూ టమి నాయకులు మేయర్ ను మార్చాలని నిర్ణ యించారని చెప్పారు . రాష్ట్రంలో కూటమి పాల నతో రాష్ట్రం అభివృద్ధి జరుగుతున్నది. ఇప్పు డు మేయర్ మార్పుతో విశాఖపట్నం మరింత అభివృద్ధి చెందుతుందని బాబ్జి ఆశాభావం వ్యక్తం చేశారు

## నేటి నుండి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

- గ్రంథాలయ అధికారిని గంగాభవాని


**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 27.** వేసవి సెలవులను పురస్కరించుకొని స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారిని గంగాభవాని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా పుస్తకాలపై దృష్టి పెట్టడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయంలో ఉండే అనేక పుస్తకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు వారి మానసిక వికాసానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథల చెప్పడం వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేసి వారంతా ఈ శిబిరంలో పాల్గొనే విధంగా చూడాలని ఆమె కోరారు.

## గర్ల్స్ హైస్కూల్ లో 600 కీ 590 మర్క్స్ సంపాదించినందుకు సన్మానం



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 27 :**ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదేశాల మేరకు గర్ల్స్ హైస్కూల్ లో 600 మార్కులు గాను 590 మార్కులు సాధించిన ఏ రామ గాయత్రీ కి సన్మానం చేస్తున్న పట్టణ తెలుగుదేశ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లి బాబు,తెలుగుదేశం సీనియర్ నాయకులు పప్పు శీను, ఎంపీటీసీ చిన్న,విస్సు,శ్యాము, కుల్లన్న,పాల్గొన్నారు

## కె.కె రాజుకి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ శ్రేణులు.





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 27 :**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె.కె రాజు నిలి సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో నగరంలో పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్ సాది పద్మారెడ్డి, మాజీ రాష్ట్ర కళింగ కోమటి చైర్మన్ సూరిబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆల్ఫా కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ పల్లా చినతల్లి, మాజీ డైరెక్టర్ ప్రసాద్, పార్టీ నార్త్ %ూ% సెల్ ప్రెసిడెంట్ సతీష్ మరియు వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకి ప్రగాడ సానుభూతి తెలిపిన విశాఖ జర్నలిస్టులు




**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 27 :**కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారతీయులకు విశాఖలో జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద కొవ్వొత్తుల వెలిగించి ప్రాణాలకు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అదే సమయంలో పార్క్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై భారత్ ప్రభుత్వం ధీటుగా సమాధాన చెబుతోందని ఈ విషయంలో పూర్తిగా వర్కింగ్ జర్నలిస్టులో భారత్ ప్రభుత్వానికి అండగా నిలుస్తారని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే రాము, ఆర్. రామచంద్రరావు,ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డి. హరినాథ్, వాసు, ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్రమోహన్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుచందు యాదవ్ ,రవి,గూగుల్ శ్రీనివాస్.

ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మెట్ట కృష్ణారావు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు వాసుపల్లి అప్పలరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా మట్టు పెట్టడంలో భారత్కు అన్ని దేశాలు కూడా మద్దతుగా నిలుస్తాయని జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు..

# వచ్చే నెల 10 లోపు ఎస్సీ కార్పొరేషన్ లోన్లుకు దరఖాస్తులు చేసుకోవాలి.

**తుమ్మలపల్లి సతీష్ 20 వార్డు మెంబర్**

**పాయకరావుపేట, పెన్ పవర్ ఏప్రిల్ 27.** వచ్చేనెల పదో తారీకు లోపు ఎస్సీ కార్పొరేషన్ రుణాలుకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని,పాయకరావుపేట గ్రామపంచాయతీ 20 వార్డు మెంబర్ తుమ్మలపల్లి సతీష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా లోన్స్ కోసం దరఖాస్తు చేసుకొని తమ కుటుంబాల అభివృద్ధికి తమరే బాధ్యతగా సబ్సిడీ బ్యాంకు ఇచ్చిన రుణాలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రియాంక దండి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 27 :**కే జీ హెచ్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కాంగ్రెస్ పార్టీ తూ ర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రియాంక దండి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కే జీ హెచ్ పరిస్థితి చూసి కొంతమంది దాతల సహాయంతో సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణకు చెందిన జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పలు వార్డులలో రిపేర్లు చేశామని,ప్రసూతి విభాగంలో 5 లక్షల విలువ చేసే పరికరాలు అందించామని ఆమె అన్నారు, గత ప్రభుత్వ హయాంలో ఆసు పత్రి యాజమాన్యం ప్రతిపాదనలు పంపించా రని, రాష్ట్ర ప్రభుత్వం పునః పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. కే జీ హెచ్ ఉత్తరాంధ్ర ప్రజల సంజీవని అభివృద్ధి చేస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ప్రియాంక అన్నారు.ద

## ఉగ్రవాదుల దాడి కి నిరసనగా కురుపాం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..




**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-27,**కాశ్మీర్ రాష్ట్రం పెహల్గామ్ లో 26 మంది పర్యాటకుల పై ఉగ్రవాదులు అతికిరాతంగా తుపాకులతో కాల్చి చంపడం అన్యాయమని కురుపాం ప్రెస్ క్లబ్ సోదరులు ఆదివారం తీవ్రంగా ఖండించారు.

మన్యం జిల్లాలోని కురుపాం నియోజక వర్గ కేంద్రం రావాడా రోడ్డు జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు వరకు శాంతియూతంగా కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

మృతి చెందిన వారికీ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## టైమింగ్ లో ఇండిగో టాప్.. ఏడాదిలో ఫ్లైట్ జర్నీల వృద్ధి ఎంతంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో విమానయానం అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా మార్చి నెలకు సంబంధించి దేశ వ్యాప్తంగా సాగిన విమాన ప్రయాణాలకు సంబంధించిన నివేదిక సిద్ధమైంది. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈ ఏడాది అదే నెలలో వృద్ధి రేటు 8.79 శాతం ఉండటం గమనార్హం. దీనికి సంబంధించిన అధికారిక గణాంకాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మార్చి మొత్తం కలిపి 1.33 కోట్ల మందికి సేవలు అందించినట్లుగా పేరకొన్నారు. దేశీయ ప్రయాణికులకు సంబంధించి తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే.. మార్చిలో మొత్తం దేశీయ ప్రయాణాల్లో ఇండిగో టాప్ లో నిలిచింది. ఈ సంస్థకు చెందిన విమానాల్లో 93.1 లక్షల మంది ప్రయాణాలు చేశారు. మొత్తం మార్కెట్ వాటాలో ఇండిగో వాటా 64 శాతం. ఆ తర్వాతి స్థానంలో ఎయిర్ ఇండియా గ్రూపు నిలిచింది. ఈ సంస్థ కింద ఎయిర్ ఇండియా.. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ బ్రాండ్లు ఉన్నాయి. మార్చిలో 38.8 లక్షలమంది ప్రయాణికుల్ని చేరవేయటం ద్వారా 26.7 శాతం వాటానుసొంతం చేసుకుంది. ఈ రెండు సంస్థల తర్వాత ఆకాశ ఎయిర్ 7.2 లక్షల మంది ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేరవేయటం ద్వారా ఆరు శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఇక.. స్పైస్ జెట్ విషయానికి వస్తే 4.8 లక్షల మంది ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేరవేయటం ద్వారా 3.3 శాతం వాటాను సొంతం చేసుకుంది. టైమింగ్ విషయంలో ఇండిగో టాప్ గా నిలిచింది. కచ్చితమైన సమయ వేళల్ని పాటించే విషయంలో ఇండిగో 88.1 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో ఆకాశ ఎయిర్ 86.9 శాతంలో నిలిచింది. ఎయిరిండియా గ్రూపు 82 శాతంతో మూడో స్థానంలో.. స్పైస్ జెట్ 72.1శాతంతో తర్వాతి స్థానంలో నిలిచింది.

## విష్ణు వర్సెస్ గంటా.. లడాయి ఇప్పటిది కాదుగా ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇద్దరూ కూటమి నాయకులే. ఇద్దరూ సీనియర్లే. కానీ.. రోడ్డున పడ్డారు. మీడియా చూస్తోందన్న విషయాన్ని కూడా మరిచి.. వాదులాడుకున్నారు. ఈ వ్యవహారం.. కూటమి పార్టీల్లో ఉన్న అంతర్గత కుమ్ములాటలను పట్టి చూపింది. అంతేకాదు.. సీనియర్ల మధ్యే వివాదాలు రోడ్డెక్కడం.. నువ్వెంత? అంటూ.. వ్యాఖ్యలు చేసుకోవడం వంటివి అంతర్గతంగా ఉన్న కుమ్ములాటలను రోడ్డున పడేసినట్టు అయింది.ఈ వ్యవహారం.. ఇక్కడితో పోతుందా? అనేది ప్రశ్న. కానీ.. గతంలో ఉన్న అనుభవాలను చూస్తే.. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మధ్య పాత వివాదాలు కూడా ఉన్నాయి. మంత్రిగా గంటా ఉన్న సమయంలో కూడా.. విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ సమయంలో పాఠశాలలకు వేసిన రంగులు, సున్నాలు, కొన్న ఫర్నిచర్ విషయంలో అవినీతి జరిగిందని విష్ణు ఆరోపించారు. ఇదేదో బయట జరిగిన వ్యవహారం కాదు. అసెంబ్లీ సాక్షిగానే అప్పట్లో విష్ణుకుమార్ చిర్రెత్తేలా మాట్లాడారు. పాఠశాల విద్యలో అవినీతి.. పాఠాలు నేర్పుతున్నారని సభలోనే వ్యాఖ్యానించారు. దీనిపై అప్పట్లో నాలు గు రోజుల పాటు గంటా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అప్పట్లోనే సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పరిణామాలే.. ఇప్పుడు గంటాకు అవకాశం లేకుండా చేసిందన్న ఆవేదన కూడా ఆయన లో ఉంది. ఈ పరిణామాలకు తోడు.. తాజాగా మరోసారి.. గంటా కేంద్రంగానే విష్ణు చక్రం తిప్పారు. విశాఖలోని ఫిలిం క్లబ్ భూముల వ్యవహారంపై విచారణ కోరుతూ.. కలెక్టర్‌కు నివేదిక పంపించారు. ఇదే .. ఇప్పుడు ఇరువురి మధ్య వివాదానికి దారితీసింది. అంతేకాదు.. రోడ్డుమీదే ఒకరిపై ఒకరు వ్యాఖ్యలు చేసుకునే దాకా వచ్చింది. ఇప్పటికైనా.. చంద్రబాబు జోక్యం చేసుకుని సరిదిద్దక పోతే.. వీరి వివాదం జిల్లా వ్యాప్తంగా వ్యాపించే అవకాశం ఉంటుందని అంటున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## గుంటూరు మేయర్ పీఠానికి ఎన్నిక.. వేడెక్కిన పాలిటిక్స్ ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో రాజకీయాలు హీటెక్కాయి. కాగా.. ఈ పదవికి కూటమి తరఫున టీడీపీ నాయకుడు కోవెలమూడి రవీంద్ర.. ఉరఫ్ నానీ పేరు ఖరారైంది. ఈ క్రమంలో ఈ నెల 28 వ తేదీన మేయర్ ఎన్నిక నిర్వహించేందుకు నగరపాలక సంస్థ ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. మేయర్ ఎన్నిక నిర్వహణకు ఎన్నికల అధికారి, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ ను ఎన్నికల కమిషన్. నియమించింది. తేజ ఆదేశాలతో నగరపాలక అధికారులు మేయర్ ఎన్నిక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న మేయర్ ఎన్నిక ఉంటుందని ఇప్పటికే కార్పొరేటర్లు, ఎక్ అఫీషియో సభ్యులకు సమాచారం అందించారు. మేయర్ అభ్యర్థిగా రవీంద్ర పేరును ఎంపిక చేశారు. టిడిపికి చెందిన నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి నానీ పేరును పార్టీ నేతలు ఖరారు చేశారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు శాసనసభ్యులు నసీర్, గల్లా మాధవి, రామాంజనేయులుతోపాటు ఒక మంత్రి సోదరుడుతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే నాని పేరును ఖరారు చేశారు. చిత్రం ఏంటంటే.. ఈ పదవికి రెండో పేరు ప్రతిపాదనలు కూడా రాలేదని తెలిసింది. దీంతో కూటమి నేతలు బీఫారం నానికే ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు స్థాయీ సంఘం పదవులను కైవసం చేసుకున్న ఊపుతో ఉన్న టిడిపి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి పక్షాలు పట్టుదలతో ఉన్నాయి. మేయర్ అభ్యర్థిగా ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర పేరును ఖరారు చేశారు.ఒక సమయంలో మార్కెట్ యార్డు చైర్మన్ గా పేరు పరిశీలనలో ఉన్నా చివరకు మేయర్ గా నానీ నే ప్రజాప్రతినిధులు ఖరారు చేశారు. ఇదిలావుంటే.. మరోవైపు వైసీపీ నుంచి అభ్యర్థిని ఒకరిని బరిలోకి దింపుతామని ఆ పార్టీ నాయకులు ప్రకటించారు.

# మాజీ మంత్రులు కనిపించుటలేదా ..?

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో వైసీపీ నాయకులు చాలా మంది ఓడిపోయారు. వీరిలో మంత్రులు కూడా ఉన్నారు. అయితే.. ఎంత ఓడిపోయినా.. ప్రజలకు చేరువ అయ్యేందుకు నాయకులు ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మంత్రు లుగా పనిచేసిన చాలా మంది నాయకులు ప్రజలను తప్పించుకుని తిరుగుతున్నారు. గతంలో టీడీపీ నాయకులు ప్రతిపక్షంలోకి వచ్చిన ఆరుమాసాల్లోనే పుంజుకున్నారు. ప్రజల మధ్య తిరిగారు. కానీ..

ఉదాహరణకు.. గంగాధర నెల్లూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన నారాయణ స్వామి.. గడ ప దాటడం లేదు. నిజానికి తాను తప్పుకొని తన కుమార్తెకు టికెట్ ఇప్పించుకున్నా.. విజయం దక్కించు కోలేక పోయారు. ఆ సమయంలో ఆయన ఓడినా.. ప్రజల మధ్యే ఉంటానని చెప్పారు. కానీ, ఇప్పుడు ఎక్క డా కనిపించడంలేదు. పోనీ.. ఆయన కుమార్తె అయినా.. కనిపిస్తున్నారా? అంటే.. అది కూడా లేదు.

కడప నుంచి ప్రాధాన్యం వహించిన అంజాద్ బాషా.. వైసీపీలో మైనారిటీ శాఖను చూశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. కానీ.. ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. తన సోదరుల కేసులతోనే ఆయన సరిపుచ్చు కుంటున్నారు. నిజానికి కడపలో వైసీపీ నాయకులపై కేసులు నమోదవుతున్నాయి. కానీ.. బాషా మాత్రం ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. ఇక, విజయవాడ కు



చెందిన పశ్చిమ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు.. కేసుల భయంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

అప్పట్లో దేవాలయ శాఖను చూసిన వెల్లంపల్లి హయాంలోనే... విజయవాడ దుర్గమ్మ ఆలయంలో వెండి సింహాలు మాయమయ్యాయి. విజయనగరంలోని రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం శిరచ్ఛేదం కూడా జరిగింది. ఇక, అంతర్వేది రథం దగ్ధమైంది. ఈ కేసులు ఆయనకే చుట్టుకుంటున్నాయి. దీంతో తాను రాజకీయంగా యాక్టివేట్ అయితే.. ఇబ్బందులు తప్పవని.. రాజకీయాలు తర్వాత చేసుకోవచ్చని నిర్ణయించుకున్నట్టు ఆయన గురించి పెద్ద టాక్ నడుస్తోంది. మొత్తానికి తలకో రకంగా మాజీ మంత్రులు ఉన్నారు.

# హైదరాబాద్ లో హైఅలెర్ట్.. అసలు నిజం ఇదీ



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగినప్పుడు భద్రతా సంస్థలు ముందుజాగ్రత్తగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడం సహజం. అయితే, కొన్నిసార్లు అతి ఉత్సాహం చూపే కొన్ని మీడియా ఛానెళ్లు, సోషల్ మీడియా గ్రూపులు వీక్షకుల సంఖ్యను పెంచుకోవడం కోసం హై అలర్ట్‌లు, ఉగ్రవాద బెదిరింపుల గురించిన వార్తలను ప్రచారం చేస్తుంటాయి. ఇలాంటిదే హైదరాబాద్ విషయంలోనూ జరిగింది.కాశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, కేంద్ర నిఘా సంస్థల నుంచి అందిన హెచ్చరికల దృష్ట్యా హైదరాబాద్‌ను హై అలర్ట్‌లో ఉంచినట్లు వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియాలో వార్తలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. తెలంగాణకు 'హై అలర్ట్ జోన్'గా ప్రకటించారని, ప్రత్యేక బృందాలను నియమించారని, తెలుగు రాష్ట్రాలకు అడ్వైజరీ జారీ చేశారని కూడా కొన్ని తప్పుడు సందేశాలు వ్యాప్తి చెందాయి.అయితే, ఈ ఊహాగానాలలో ఎలాంటి నిజం లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి వదంతులను నమ్మవద్దని, ఫార్వార్డ్ చేయవద్దని పోలీసులు ప్రజలను కోరారు. ఖచ్చితమైన సమాచారం కోసం ఎప్పుడూ అధికారిక వనరులపైనే ఆధారపడాలని హైదరాబాద్ పోలీసుల ప్రకటన పేర్కొంది.సోషల్ మీడియాలో చార్మినార్ చిత్రాన్ని ఉంచి, హైదరాబాద్ ఉగ్రవాద బెదిరింపు కారణంగా హై అలర్ట్‌లో ఉందని పేర్కొంటూ కొన్ని పోస్టులు కనిపించాయి. ఈ సోషల్ మీడియా ప్రచారం కూడా పూర్తిగా అవాస్తవమని, దీనిపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు స్పష్టం చేశారు.ఏదైనా అలర్ట్ లేదా ముందుజాగ్రత్త చర్యలు ఉంటే, వాటిని హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా అధికారికంగా తెలియజేస్తారని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని పోలీసులు తెలిపారు. ప్రజలు ఇటువంటి తప్పుడు వార్తలను నమ్మి అనవసర భయాందోళనకు గురికావద్దని సూచించారు. అధికారిక సమాచారం కోసం హైదరాబాద్ పోలీస్ కమ్యూనికేషన్లను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.


# చీర్‌లీడర్ల సెలెక్షన్ ఎలా జరుగుతుందో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రసవత్తరంగా కొనసాగుతోంది. ఈ 45రోజులకు క్రికెట్ ప్రియులకు పండుగనే చెప్పాలి. మ్యాచ్ ల సమయంలో ఫోర్లు, సిక్సర్లు పడిన వెంటనే కెమెరా దృష్టి మొదట చీర్‌లీడర్స్‌పైన పడుతుంది. ఈ చీర్‌లీడర్స్ తమ జట్టు వికెట్లు లేదా ఫోర్లు, సిక్సర్లను సెలబ్రేట్ చేయడానికి ఉంటారు. మ్యాచ్ ఉత్సాహాన్ని నిలబెట్టడానికి, ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి వారి ఉత్సాహం తగ్గకుండా చూసేందుకు ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో చీర్‌లీడర్స్‌ను నియమిస్తారు. అంతేకాకుండా, చీర్‌లీడర్స్ ఆటగాళ్లలో కూడా ఉత్సాహాన్ని నింపే పని చేస్తారు. అయితే చీర్‌లీడర్‌గా మారడానికి ఎవరు ఇంటర్వ్యూ చేస్తారు.. దాని పూర్తి ప్రాసెస్ ఏమిటో మీకు తెలుసా ? ఏదైనా ఐపీఎల్ ఫ్రాంచైజీలో చీర్‌లీడర్ల సెలక్షన్ ప్రక్రియ చాలా కఠినంగా ఉంటుంది. టీమ్ మేనేజ్‌మెంట్ లేదా స్పాన్సర్‌లు వీరిని ఇంటర్వ్యూ చేస్తారు. ఈ ఇంటర్వ్యూలు వీడియో లేదా పర్సనల్ గా నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ సమయంలో చీర్‌లీడర్ డ్యాన్స్, మోడలింగ్ నైపుణ్యాలను టెస్ట్ చేస్తారు. దీనితో పాటు, వేలాది మంది ప్రేక్షకులు నిండిన స్టేడియంలో చీర్‌లీడర్స్ ఆటగాళ్ల ఉత్సాహాన్ని ఎలా పెంచగలరో కూడా పరిశీలిస్తారు. చీర్‌లీడర్‌లను ఎన్నుకునేటప్పుడు టీమ్ మేనేజ్‌మెంట్ వారిలో ఆటగాళ్లు, జట్టుతో సఖ్యతను ఏర్పరచుకునే కెపాసిటీ వారికి ఉందో లేదో కూడా చూస్తుంది. అలాగే వారు జట్టును మెరుగుపరచడంలో ఏ విధంగా సహాయపడగలరో కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఆదాయం విషయానికి వస్తే



చీర్‌లీడర్‌లు లక్షల రూపాయల వరకు సంపాదిస్తారు. మీడియా నివేదికల ప్రకారం.. ఒక సీజన్‌లో వారి సంపాదన మూడు నుండి నాలుగు లక్షల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ కూడా ఉండవచ్చు. చీర్‌లీడర్‌లు ధరించే దుస్తులను పూర్తిగా స్పాన్సర్‌లను దృష్టిలో ఉంచుకుని తయారు చేస్తారు. ఎందుకంటే వాటి పూర్తి ఖర్చును స్పాన్సర్‌లే భరిస్తారు. వారి దుస్తులలో టీమ్, కంపెనీల లోగోలు ఉంటాయి.

# ఆ ఏపీ మంత్రి అంతే.. మారరంటే మరరా...?



**హైదరాబాద్ పెన్ పవర్:** కూటమి సర్కారులోని కొందరు మంత్రులపై పబ్లిక్ టాక్ భిన్నంగా ఉంది. కొందరు పనిచేస్తుంటే.. మరి కొందరు ప్రచారానికి పరిమితం అవుతున్నారని ప్రజలే చెబుతున్నారు. మరికొందరు కేవలం ప్రతిపక్షంపై విమర్శలు చేసేందుకు మాత్రమే పరిమితంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఉదాహరణకు నిమ్మల రామానాయుడు గురించిపాజిటివ్ టాక్ ఉంది. ఆయనను పనిరాక్షసుడిగా పేర్కొంటున్నారు. అదేసమయంలో కొండపల్లి శ్రీనివాస్ వ్యవహారం.. హైప్రొఫైల్‌గా ఉందని ప్రజలే చెబుతున్నారు. ఆయన ఎవరినీ కలవరు. కలిసినా... రెండు మూడు నిమిషాలకు మించి మాట్లాడడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు ఉన్నారని చెబుతున్నారట. ఇక, హోం మంత్రి అనిత వ్యవహారం.. హోం శాఖలోనే చర్చగా మారింది. విషయంపై పెద్దగా పట్టులేదని ప్రత్యక్షంగా ఆమె గురించి కామెంట్లు వినిపిస్తున్నాయి.

సత్యకుమార్ యాదవ్ బీజేపీ నాయకుడే అయినా.. ఆయన గురించి కొంత పాజిటివ్ టాక్ మరింత ఎక్కువ గా నెగిటివ్ టాక్ వినిపిస్తోంది. ఆయన వ్యవహారం కూడా.. పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ చర్చగానే ఉంది. మహిళా మంత్రుల్లో సవిత నియోజకవర్గంలో మైనస్ అవుతున్నారు. రాష్ట్రంలో ప్లస్ అవుతున్నారు. ఆమె వయసు రీత్యా కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. మంత్రిగా బాగానే పనిచేస్తున్నారు. కానీ, నియోజకవర్గంలో రాజకీయాలను లైన్‌లో పెట్టలేక పోతున్నారని ప్రజలు చెబుతున్నారు.

ఇక, అన్ని విషయాలను మంత్రి నారా లోకేష్ చూస్తున్నారన్నది మరోటాక్. ఇది మంచిదే అయినా.. ప్రతి విషయం ఆయనకు చెప్పాలని మంత్రులు

చెబుతుండడం చూస్తే.. కొంత వరకు.. ఇబ్బందిగానే ఉంది. ఇటీవల ఉమ్మడి గుంటూరుకు చెందిన మంత్రి ఒకరు.. మంత్రిని అడిగి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కానీ, ఆయన సీనియర్ నాయకుడు. దీంతో మంత్రుల వ్యవహారం ఇంతేనా? అనేది పబ్లిక్ టాక్. మరి ఇది మున్ముందు ఎటు దారి తీస్తుందో చూడాలి.

# ఈ సారి కూడా పంజాబ్ IPL ట్రోఫీ గెలవదు.. కారణం రికీ పాంటింగే: మనోజ్ తివారీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఆరంభంలో అదరగొట్టిన పంజాబ్.. లీగ్ మధ్యలో కాస్తా తడబడుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్?పై 245 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా కాపాడుకోలేక ఓటమి చవిచూసింది. ఈ క్రమంలో పంజాబ్ జట్టు ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ విమర్శలు గుప్పించారు. ఈ ఐపీఎల్ సీజన్లో కూడా పంజాబ్ కప్ గెలవలేదని.. ఇందుకు ప్రధాన కారణం ఆ జట్టు హెడ్ కోచ్ రికీ పాంటింగేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. రికీ పాంటింగ్ విదేశీ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇచ్చి ఫామ్?లో ఉన్న భారత ఆటగాళ్లను పక్కకు పెట్టడం వల్లే పంజాబ్ ట్రోఫీ గెలవలేదని పేర్కొన్నారు. ఐపీఎల్ 18లో భాగంగా శనివారం (ఏప్రిల్ 26) పంజాబ్, కేకేఆర్ తలపడ్డాయి. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 201/4 స్కోర్ చేసింది. ఓపెనర్స్ అదిరిపోయే శుభారంభం ఇవ్వడంతో అయ్యర్ సేన భారీ స్కోర్ చేసింది. ప్రభ్?మన్ సింగ్ (49 బంతుల్లో 83), ప్రియాంష్ ఆర్య (35 బంతుల్లో 69) అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో రాణించారు. వీరిద్దరూ అందించిన స్టార్ట్?తో ఈ మ్యాచులో పంజాబ్ భారీ స్కోర్ చేసేలానే కనిపించింది. కానీ వీరిద్దరూ ఔట్ అయ్యాక పంజాబ్ స్కోర్ నెమ్మదించింది. ఇందుకు కారణం పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్ నిర్ణయమే. ప్రభ్‌మన్ సింగ్, ప్రియాంష్ ఔట్ అయ్యాక.. ఈ సీజన్లో మంచి ఫామ్‌లో ఉన్న నేహల్ వధేరా, శశాంక్ సింగ్‌ను కాకుండా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతోన్న గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో జాన్సెన్, జోష్ ఇంగ్లిస్‌లను బ్యాటింగ్‌కు పంపించాడు పాంటింగ్. కానీ కోచ్ పాటింగ్ వ్యూహం ఫలించలేదు. ఈ ముగ్గురు అంచనాల మేర రాణించలేకపోవడంతో భారీ స్కోర్ చేస్తోందనుకున్న పంజాబ్.. 201 పరుగుల దగ్గరే ఆగిపోయింది. ఈ సీజన్‌లో శశాంక్ ఏడు ఇన్నింగ్స్‌ల్లో 52.66 సగటుతో 158 పరుగులు చేయగా.. లక్నో సూపర్ జెయింట్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లపై మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడిన నెహాల్ వధేరా ఏడు ఇన్నింగ్స్‌ల్లో 189 పరుగులు చేశాడు. అద్భుతమైన ఫామ్?లో ఉన్న వీరిని కేకేఆర్‌పై బ్యాటింగ్‌కు పంపకపోవడంతో పాంటింగ్ తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రికీ పాంటింగ్‌పై మనోజ్ తివారీ విమర్శలు గుప్పించాడు. “ఈ సీజన్‌లో పంజాబ్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని గెలవలేరని నా హృదయం చెబుతోంది. ఎందుకంటే.. ఆ జట్టు కోచ్ రికీ పాంటింగ్‌కు భారత ఆటగాళ్లపై నమ్మకం లేదు. కేకేఆర్ మ్యాచులో నేహల్ వధేరా, శశాంక్ సింగ్‌లను బ్యాటింగ్‌కు పంపకుండా అతను తన విదేశీ ఆటగాళ్లను నమ్మాడు. కానీ వారు విఫలమయ్యారు. పాంటింగ్ ఇదే విధంగా కొనసాగితే పంజాబ్ ఈ సీజన్?లో కూడా ఐపీఎల్ ట్రోఫీ గెలవలేదు” అని పేర్కొన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్ వరుణుడి ఖాతాలోకి వెళ్లింది. సెకండ్ ఇన్నింగ్స్‌కు భారీ వర్షం అడ్డంకిగా మారడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయించారు. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో.. టాస్ నెగ్గిన పంజాబ్ 20 ఓవర్లలో 201/4 స్కోరు చేసింది. ప్రభుసిమ్రన్ సింగ్ (49 బాల్స్‌లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 83), ప్రియాన్ష ఆర్య (35 బాల్స్‌లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) దంచికొట్టారు. తర్వాత కోల్‌కతా ఒక ఓవర్‌లో 7/0 స్కోరు చేసింది. రెహమానుల్లా గుర్బాజ్ (1 నాటౌట్), సునీల్ నరైన్ (4 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఈ దశలో మొదలైన వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. చివరకు కటాఫ్ టైమ్ వరకు వేచి చూసిన అంపైర్లు ఆట సాధ్యం కాదని తేలడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ముగ్గురే కొట్టేశారు: బోణీ అదిరింది.. ట్రై సిరీస్ తొలి మ్యాచ్‌లో శ్రీలంకను చిత్తు చేసిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే ట్రై సిరీస్‌ను భారత మహిళల జట్టు విజయంతో ప్రారంభించింది. ఆదివారం (ఏప్రిల్ 27) శ్రీలంక మహిళలతో జరిగిన మ్యాచ్ లో 9 వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. కొలంబోలో వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్ 39 ఓవర్లకు కుదించాల్సి వచ్చింది. 148 పరుగుల లక్ష్య ఛేదనలో ఓపెనర్ ప్రతీకా రావల్ (50) అజేయ అర్ధ సెంచరీతో రాణించగా.. స్మృతి మంధాన (43), హర్లీన్ డియోల్ (48) రాణించి టీమిండియాకు గెలుపు అందించారు. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 38.1 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో భారత్ 29.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 149 పరుగులు చేసి గెలిచింది. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. భారీ వర్షం కారణంగా మూడు గంటలు ఆలస్యం కావడంతో మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. స్నేహ్ రాణా (3/31), శ్రీ చరణి (2/26), దీప్తి శర్మ (2/22) విజృంభించడంతో శ్రీలంక 38.1 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. శ్రీలంకలో ఎవరూ పెద్దగా రాణించలేకపోయారు. హాసిని పెరెరా 46 బంతుల్లో 30 పరుగులు చెస్ టాప్ స్కోరర్ గా నిలిచింది. కవిషా దిల్హారి 26 బంతుల్లో 25 పరుగులతో పర్వాలేదనిపించింది. 148 పరుగుల లక్ష్య ఛేదనలో భారత జట్టుకు అదిరిపోయే ఆరంభం లభించింది. ప్రతిక (50 నాటౌట్), మంధాన (43) తొలి వికెట్ కు 54 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత హర్లీన్ (48 నాటౌట్) తో కలిసి ప్రతిక అజేయంగా 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో శ్రీలంక నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 29.4 ఓవర్లలోనే ఛేదించింది. హాఫ్ సెంచరీ చేసిన ప్రతీక రావల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ టోర్నీలో తర్వాత మ్యాచ్ మంగళవారం (ఏప్రిల్ 29) ఇండియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతుంది. ంం

## లఖ్‌నవూను బెంబేలెత్తించిన బుమ్రా.. ముంబయి వరుసగా ఐదో విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబయి: ఐపీఎల్ 18 సీజన్‌లో తొలుత తడబడ్డ ముంబయి ఇండియన్స్ ఇప్పుడు వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఆదివారం వాంఖడే స్టేడియం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి 54 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. హార్దిక్ సేనకు వరుసగా ఇది ఐదో గెలుపు. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యఛేదనలో లఖ్‌నవూ సరిగ్గా 20 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ మార్ష్ (34బీ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), నికోలస్ పూరన్ (27బీ 15 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), ఆయుష్ బదోని (35బీ 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), డేవిడ్ మిల్లర్ (24బీ 16 బంతుల్లో 3 ఫోర్లు) దూకుడుగా ఆడినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. ఐడెన్ మార్‌క్రమ్ (9), రిషభ్ పంత్ (4), అబ్దుల్ సమద్ (2) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ముంబయి బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (%జుంజాతీ& దీబఎత్తుష్త%) (4/22) లఖ్‌నవూ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో మార్‌క్రమ్‌ను ఔట్ చేసి లఖ్‌నవూకు గట్టి షాక్ ఇచ్చిన బుమ్రా.. 16 ఓవర్‌లో మిల్లర్, సమద్, ఆవేశ్ ఖాన్ (0)ని పెవిలియన్‌కు పంపాడు. ట్రెంట్ బౌల్ట్ (3/20) కూడా అదరగొట్టాడు. విల్ జాక్స్ 2, కోర్బిన్ బాష్ ఒక వికెట్ పడగొట్టారు. లఖ్‌నవూకు 10 మ్యాచ్‌ల్లో ఇది ఐదో ఓటమి.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబయి.. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (58బీ 32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (54బీ 28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ శతకాలతో చెలరేగడంతో భారీ స్కోరు సాధించింది. ఎదుర్కొన్న తొలి రెండు బంతులను సిక్స్‌లుగా మలిచి ఊపుమీద కనిపించిన రోహిత్ శర్మ (12బీ 5 బంతుల్లో) త్వరగానే నిష్క్రమించాడు. విల్ జాక్స్ (29బీ 21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. తిలక్ వర్మ (6), హార్దిక్ పాండ్య (5) నిరాశపరిచారు. చివర్లో నమన్ ధీర్ (25బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కోర్బిన్ బాష్ (20బీ 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు మెరిపించారు. లఖ్‌నవూ బౌలర్లలో మయాంక్ యాదవ్ 2, ఆవేశ్ ఖాన్ 2, దిగ్వేశ్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# నానికి నచ్చిన తమిళ సినిమా ఏంటో తెలుసా?

నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ డ్రామా హిట్ ద థర్డ్ కేస్ . డా. శైలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇది. రెండు సినిమాలు పేరుకు తగ్గట్టే హిట్ కావడం, హిట్ 3లో నాని రూత్‌లెస్ కాప్‌గా నటించడంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో సినిమా ఉంటుందని టీజర్, ట్రైలర్ నిరూపించాయి. అంటే కాకుండా నాని కూడా సినిమాపై భరోసా ఇవ్వడంతో హిట్ 3పై ప్రేక్షకుల్లో అంచనాలు తాజా స్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా రికార్డులు సృష్టిస్తోంది. ఇటీవలే ఇండియాలోనూ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. ఇదిలా ఉంటే ఐదు భాషల్లో విడుదల కాబోతున్న ఈ







మూవీ కోసం నాని తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రమోషన్స్ హోరెత్తిస్తున్నారు. త్వరలో అమెరికాలో ప్రమోషన్స్ చేయనున్న నాని ఇప్పుడు హిట్ 3 ప్రమోషన్స్ కోసం చెన్నై వెళ్లారు. నానితోపాటు హీరోయిన్ శ్రీనిధిశెట్టి కూడా ప్రమోషన్స్ కోసం చెన్నై వెళ్లింది. అక్కడ ఇద్దరికి ఓ ప్రశ్న ఎదురైంది. రీసెంట్‌గా మీకు నచ్చిన తమిళ సినిమా ఏంటో చెప్పమని ఓ ప్రశ్న ఎదురైంది. శ్రీనిధిశెట్టి తనకు ఇటీవల విడుదలైన %-%రబ్బర్ పందు%-% అని ఠక్కున చెప్పేసింది. కానీ నాని మాత్రం తనకు భిన్నంగా సమాధానం చెప్పి ఆశ్చర్యపరిచాడు. తమిళ సినిమాను మర్చిపో -మేయళగన్ -(తెలుగులో సత్యం సుందరం) ఈ దశాబ్దంలో నాకు నచ్చిన సినిమా. ఇదొక అపూర్వమైన సినిమా. ఈ సినిమా నన్నెంతగానో ఉక్కిరిబిక్కిరి చేసింది. దర్శకుడు ప్రేమ్‌కుమార్ మ్యాజిక్‌చేశాడు. మీరు సెట్లు నిర్మించవచ్చు.. 1000 కోట్లు ఖర్చు చేయవచ్చు. అదంతా ప్రశంసించదగ్గది, గౌరవించదగ్గది. కానీ -మేయళగన్ - మాత్రం ఓ స్వచ్ఛమైన మ్యాజిక్. ఈ సినిమాతో కార్తిపై చాలా గౌరవం ఏర్పడింది. అరవింద్‌స్వామి సర్, ప్రేమ్ ఈ మూవీతో మనకొక టైమ్ లెస్ క్లాసిక్‌ని అందించారు. సినిమా చూసిన తరువాత కార్తీకి ఫోన్ చేసి అభినందించాను. -మేయళగన్ - లాంటి సినిమా గురించి ఆలోచించినప్పుడు చాలా ఆనందం వేస్తుంది. సూర్య నిర్మించిన ఈ సినిమా ప్రశంసల వర్షం కురిపించింది. బాక్సాఫీస్ వద్ద కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది - అంటూ కార్తీ, అరవిందస్వామిల -మేయళగన్ -పై నాని ప్రశంసల వర్షం కురిపించడం విశేషం.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com